సాక్షి 24|7

కృష్ణాజిల్లా

సోమవారం 21-8-2017



■ అంబికే.. త్రయంబికే..

భరతనాట్య సంప్రదాయ నృత్యరీతులు.. విభిన్న నాట్య విన్యాసాలు.. వెరసి నటరాజభామినికి కళాకారులు నాట్య నివేదన సమర్పించారు. చెన్నైకు చెందిన శ్రీదేవి నృత్యాలయం నిర్వాహకులు షీలా ఉన్నికృష్ణన్ బృందం ఆదివారం సాయంత్రం విజయవాడలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ప్రదర్శించిన 'త్రయంబక' నృత్యరూపకం ఆద్యంతం లలితా సహస్రనామ శక్తి నేపథ్యంగా సాగింది. కళాకారిణుల నాట్యం, హావభావాలు రసజ్ఞులను ఆనందడోలికల్లో ముంచెత్తాయి.

11లో

272 జూలైలో జిల్లావ్యాప్తంగా అధికారికంగా నమోదైన మలేరియా కేసులు	**50** ఆగస్టు 1నుంచి15 వరకు నమోదైన మలేరియా కేసులు	**7** ఈ సీజన్‌లో జ్వరం కారణంగా జిల్లాలో మరణించినవారి సంఖ్య



జ్వరం.. కలవరం

విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు
(ఇన్‌సెట్‌లో) న్యూ ఆర్ఆర్‌పేటలో శనివారం అర్ధరాత్రి మరణించిన కొంటా యశ్వంత్(ఫైల్)

జిల్లాలో జ్వరాలు రోజురోజుకూ విజృంభిస్తున్నాయి. వేలాది మంది జ్వరాలతో బాధపడుతున్నారు. ఇంట్లో ఒకరితో మొదలై... చివరకు కుటుంబ సభ్యులందరూ జ్వరపీడితులుగా మారుతున్నారు. కొన్ని గ్రామాల్లో వందల మంది జ్వరాలతో బాధపడుతున్నారు. మలేరియా కేసులు వందల సంఖ్యలో నమోదవుతున్నాయి. అక్కడక్కడా జ్వరపీడితుల్లో డెంగీ లక్షణాలు కనిపిస్తుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. మరోవైపు సరైన సమయంలో విష జ్వరాలను గుర్తించలేక, చికిత్స అందక ఇప్పటివరకు జిల్లాలో ఏడుగురు మరణించారు. విజయవాడ రాజరాజేశ్వరీపేట ప్రాంతంలో విషజ్వరం కారణంగా ఓ బాలుడు శనివారం అర్ధరాత్రి మరణించడంతో సర్వత్రా కలకలం రేగింది.

2లో



స్తంభించిన తపాలా సేవలు



13లో

ఓ మట్టి గణపయ్యా.. నీ బంటు నేనయ్యా

వినాయక చవితి పండుగ పేరుతో పర్యావరణాన్ని దెబ్బతీయవద్దు. మట్టి గణపతిని పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. అంటూ మార్గం స్వచ్ఛంద సేవా సంస్థ విస్తృత ప్రచారం చేస్తోంది. ఈ మేరకు విజయవాడ పటమటలో జరిగిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఓ విద్యార్థిని మట్టి వినాయకుడి ప్రతిమను ప్రదర్శిస్తున్న చిత్రమిది.

జ్వరం.. కలవరం

- జిల్లాలో విజృంభిస్తున్న జ్వరాలు
- ప్రబలుతున్న మలేరియా
- మంచంపడుతున్న పల్లెలు
- ఇప్పటి వరకు బాలుడు సహా ఏడుగురి మృతి

లబ్బీపేట(విజయవాడ తూర్పు) :

వాతావరణంలో మార్పులు... అధ్వానంగా మారిన పారిశుద్ధ్యం... విజృంభిస్తున్న దోమల కారణంగా జిల్లాలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. తూర్పు, పశ్చిమ కృష్ణాలోని పలు పల్లెలు మంచంపట్టాయి. విజయవాడ నగరంలోనూ వేలాది మంది జ్వరంతో బాధపడుతున్నారు. తోట్లవల్లూరు మండలంలోని బొడ్డపాడులో వందలాది మంది జ్వరాల బారిన పడిన విషయం తెలిసిందే. అదే మండలం పాములలంకతోపాటు తిరువూరు మండలంలోనూ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయి. విజయవాడలోని జక్కంపూడి వైఎస్సార్ కాలనీ, కొత్త రాజరాజేశ్వరీపేట, వన్‌టౌన్ ప్రాంతాల్లో విష జ్వరాలు ప్రబలాయి. బొడ్డపాడు సహా పలు ప్రాంతాల్లో వైద్య, ఆరోగ్యశాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసింది. జ్వరపీడితులతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. మలేరియా కేసులు ఎక్కువగా నమోదు అవుతుండటం, అక్కడక్కడా డెంగీ లక్షణాలు కనిపిస్తుండటంతో జనం బెంబేలెత్తిపోతున్నారు.

రెండు నెలలుగా...

జూలైలో అధికారులు 36,300 వేల మంది జ్వరబాధితుల నుంచి రక్తన మూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించగా, వారిలో 158 మందికి మలేరియా పాజిటివ్ వచ్చింది. విజయవాడలో 7,467మంది జ్వరపీడితుల నుంచి శాంపిల్స్ సేకరించగా, 114 మలేరియా ఉన్నట్లు తేలింది. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు జిల్లాలో 17,918 మంది జ్వరబాధితుల నుంచి రక్తనమూనాలు సేకరించగా, 50 మందికి మలేరియా పాజిటివ్ వచ్చింది. అయితే, ఇవి కేవలం ప్రభుత్వాస్పత్రులు, వైద్య శిబిరాలకు వచ్చిన వారి వివరాలు మాత్రమే. ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన, పొందుతున్న వారి సంఖ్య ఇంతకు రెండింతలు రెట్టింపు ఉంటుందని అంచనా. విజయవాడ ప్రభుత్వాస్పత్రి మెడిసిన్ విభాగానికి నిత్యం 100 మందికి పైగా అవుట్ పేషెంట్లు వస్తుండగా, 20 మంది వరకు ఇన్ పేషెంట్లుగా చేరుతున్నారు. పిల్లల విభాగానికి సైతం నిత్యం 50 మంది జ్వరపీడితులు వస్తున్నారు. ప్రయివేటు ఆస్పత్రులకు రోజుకు వెయ్యి మంది వరకు వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నట్లు సమాచారం.

ఒకరితో మొదలై...

విష జ్వరాలకు కారణమైన వైరస్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తుంది. దీంతో ఇంట్లో ఒకరికి విష జ్వరం వస్తే, వారి నుంచి మరొకరికి... ఇలా కుటుంబ సభ్యులు మొత్తం జ్వరాల బారినపడుతున్నారు. విష జ్వరం సోకినవారికి జలుబు, గొంతు నొప్పి, మంట, తలనొప్పి, దగ్గు రావడం తోపాటు ఒక్కో సమయంలో వాంతులు, విరేచనాలు కూడా అవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వారం రోజుల పాటు ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు.

ఏడుగురి మృతి...

జ్వరాలబారిన పడి జిల్లాలో ఇప్పటి వరకు ఏడుగురు మరణించారు. తోట్లవల్లూరు మండలం బొడ్డపాడులో ఇద్దరు, విజయవాడలో ముగ్గురు, మైలవరంలో ఇద్దరు చొప్పున మరణించారు. విజయవాడలోని ఆర్ఆర్ పేటలో కొంటా యశ్వంత్(4) అనే బాలుడు శనివారం అర్ధరాత్రి మృతిచెందాడు. ఈ బాలుడు డెంగీ లక్షణాలతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అవగాహన అవసరం

వ్యాధి సోకిన తర్వాత చికిత్స కన్నా ముందస్తు చర్యలు తీసుకోవడం ముఖ్యం. మనం పరిసరాల్లో పడేసిన కొబ్బరి బోండాలు, పాత టైర్లు, కుండలు, వాడని డబ్బాల్లో నిల్వ ఉన్న వర్షం నీటిలో వ్యాధి కారక దోమలు వృద్ధి చెందుతాయి. వాటిని పరిసరాల్లో లేకుండా చూడటం ఎంతో ముఖ్యం. తీవ్ర జ్వరం ఉన్నప్పుడు పారాసెట్మాల్ మందులు వేసుకోవడంతోపాటు సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లడం మంచిది. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన అవసరం.



– డాక్టర్ టీవీఎస్ఎన్ శాస్త్రి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి



విజయవాడలో అధ్వానంగా ఉన్న పారిశుద్ధ్యం

జక్కంపూడిలో మలేరియా...

విజయవాడలోని జక్కంపూడి కాలనీలో మలేరియా విజృంభిస్తోంది. ఈ కాలనీలో 200 మందికిపైగా మలేరియా బాధితులు ఉన్నట్లు సమాచారం. వారి నుంచి మరింత మందికి వ్యాధి వ్యాప్తి చెందుతున్నట్లు భావిస్తున్నారు. సకాలంలో మలేరియా అధికారులు స్పందించక పోవడం వల్లే కాలనీలో మలేరియా విజృంభించినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రత్యేక శిబిరాల తోపాటు, శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ కాలనీలో ఏడాదిగా ఇదే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు.

ప్లేట్‌లెట్స్ తగ్గినా... వెంటనే రికవరీ

జ్వరం వస్తే .. మలేరియానా, టైఫాయిడా, డెంగీనా అని నిర్ధారించే పరీక్షల కన్నా ప్లేట్‌లెట్స్ కౌంట్‌ను తెలుసుకునేందుకే ప్రస్తుతం ఎక్కువగా ప్రాధానత్య ఇస్తున్నారు. అయితే, జ్వరం కారణంగానే ప్లేట్‌లెట్స్ తగ్గవని వైద్యులు చెబుతున్నారు. ప్లేట్‌లెట్స్ తగ్గినా ఒక్కరోజులోనే రికవరీ అవుతాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు. మనిషి శరీరంలోని రక్తంలో ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాలు, ప్లేట్స్‌లెట్స్ ఉంటాయి. బోన్ మ్యారో నుంచి ఉత్పత్తి అయ్యే ఈ కణాల్లో ఎర్ర రక్తకణాలు 120 రోజులు జీవించి ఉంటాయి. తెల్లరక్తకణాలు నెల రోజులు, ప్లేట్‌లెట్స్ 8 నుంచి 12 రోజులు పాటు జీవించి ఉంటాయి. ఏదైనా వ్యాధి కారణంగా కానీ, వైరస్ కారణంగా గానీ ఎముకలోని మూలిగపై ప్రభావం చూపినప్పుడు ఆయా కణాల ఉత్పత్తి తగ్గుతుంది.

ప్లేట్‌లెట్స్ ఎందుకు తగ్గుతాయంటే...

- శరీరంలోని రక్తంలో ఒక క్యుబిక్ మిల్లీ లీటరుకు లక్ష నుంచి నాలుగు లక్షల వరకు ప్లేట్‌లెట్స్ ఉంటాయి. ఇవి రోజుకు 60 వేల వరకు ఉత్పత్తి అవుతుంటాయి.
- డెంగీ జ్వరం వచ్చిన వారిలో వైరస్ కారణంగా, రక్తంలో కాంప్లిమెంట్ అనే పదార్థం యాక్టివేట్ అవడం వల్ల ప్లేట్‌లెట్స్ ఉత్పత్తి తగ్గుతుంది.
- యాంటీ ప్లేట్‌లెట్స్, యాంటీ బాడీస్ వృద్ధి చెందడం వల్ల ఉత్పత్తి అయిన ప్లేట్‌లెట్లు క్షీణించిపోతాయి. దీంతో ఉత్పత్తి తగ్గడం, ఉన్న ప్లేట్‌లెట్స్ క్షీణించడంతో రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గి దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయి.
- కొన్ని రకాల యాంటిబయోటిక్స్ వినియోగం వల్ల కూడా బోన్‌మ్యారోపై ప్రభావం చూపి ప్లేట్‌లెట్స్ ఉత్పత్తి తగ్గుతుంది.



ప్లేట్‌లెట్స్ తగ్గడం వల్ల దుష్పరిణామాలు

- రక్తంలో ప్లేట్‌లెట్స్ తగ్గడం వల్ల విపరీతమైన వెన్నునొప్పి, తలనొప్పి, చర్మం లోపల దద్దుర్లు, కాలేయం, ప్లీహం పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.
- రక్తంలో అతి చిన్న గడ్డలు ఏర్పడతాయి. ఈ దశలో ఒక్కసారిగా ప్లాస్మా బయట ఉన్న కనెక్టివిటీస్‌లోకి లీక్ అవుతుంది. ఆ తర్వాత ప్రతి కణానికి రక్తం అందుబాటులో ఉండదు. అందువల్ల మనుషులు మరణిస్తారు.

డెంగీ వచ్చిన అందరిలో ప్లేట్‌లెట్స్ తగ్గవు



డెంగీ వచ్చిన అందరిలో ప్లేట్‌లెట్స్ తగ్గే అవకాశాలు లేవు. 95 శాతం మందిలో సాధారణంగానే డెంగీ తగ్గిపోతుంది. ఎవరిలో ప్లేట్‌లెట్స్ తగ్గుతాయనేది చెప్పలేం. కొందరిలో జ్వరం వచ్చిన ఒకటి, రెండు రోజుల్లోనే ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. మరికొందరిలో వారం రోజులకు తగ్గుతాయి. కొందరిలో ఒకటి, రెండు రోజులు తగ్గి, మళ్లీ అవే రికవరీ అయిపోతాయి. అందువల్ల ఎవరికీ ప్రమాదంగా మారుతుందో చెప్పలేము. ప్లేట్‌లెట్స్ తగ్గకుండా ఉండేందుకు మందులు లేవు. తగ్గినప్పుడు కృత్రిమంగా ప్లేట్‌లెట్స్ ఎక్కించుకోవడమే పరిష్కారం.

– డాక్టర్ ఎస్.భరత్‌రావు, పెథాలజీ ప్రొఫెసర్, సిద్ధార్థ వైద్య కళాశాల

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే యశ్వంత్ మృతి

బాలుడి మృతదేహంతో సీపీఎం ఆందోళన

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ సెంట్రల్) : టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే నగరంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, చిన్నారి యశ్వంత్ మృతిచెందాడని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు పేర్కొన్నారు. యశ్వంత్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆ బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డెంగీ లక్షణాలతో న్యూఆర్ ఆర్‌పేటలో శనివారం అర్ధరాత్రి మృతిచెందిన యశ్వంత్(4) కుటుంబానికి అండగా, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా సీపీఎం ఆధ్వర్యాన ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది నుంచి న్యూఆర్‌ఆర్‌పేటలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, దీనిపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇటీవల నగరంలో విషజ్వరాలు ప్రబలుతున్నా... ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా వ్యవహరిస్తుందని, ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఏడేళ్ల కిందట యశ్వంత్ సోదరుడు చరణ్ కూడా ఇదే విధంగా విషజ్వరంతోనే చనిపోయాడని, ఇప్పుడు యశ్వంత్ కూడా అదే విధంగా చనిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కనీసం వైద్యానికి కూడా డబ్బులు లేకపోవడంతో స్థానిక ప్రజలే చందాలు వేసుకుని దహన కార్యక్రమాలు చేశారని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పాలకులు, అధికారులు వచ్చి చూడకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యూఆర్‌ఆర్‌పేట ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించి, ప్రజల ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు డి.విష్ణువర్ధన్, కె.దుర్గారావు, శ్రీను, రమణ, మణి తదితరులు పాల్గొన్నారు.



యశ్వంత్ మృతదేహంతో ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు, స్థానిక ప్రజలు

మామూళ్ల మత్తు.. నిబంధనలు చిత్తు

- చిట్టినగర్ కేటీ రోడ్డులో అక్రమంగా వైన్‌షాపు
- ఓ ఎమ్మెల్సీకి రూ.10 లక్షలు సమర్పించుకున్న యజమాని
- ప్రజా అభ్యంతరాలను పట్టించుకోని ఎక్సైజ్ శాఖ
- న్యాయపోరాటానికి స్థానికులు సిద్ధం



చిట్టినగర్‌లో కేటీ రోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన వైన్‌షాపు ఇదే..

సాక్షి, అమరావతి బ్యూరో : అధికార పార్టీ నేతల సిఫారసులనే ప్రామాణికంగా తీసుకుని విజయవాడలో ఎక్సైజ్ అధికారులు నిబంధనలు సడలిస్తున్నారు. గుడి, బడికి వందమీటర్ల దూరంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలన్న నిబంధనలకు స్వస్తిచెప్పి అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారు. ప్రజా అభ్యంతరాలను సైతం పక్కన పడేస్తున్నారు. విజయవాడ చిట్టినగర్‌లోని కేటీ రోడ్డులో విజయలక్ష్మి వైన్‌షాపు నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మూడు ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయి. సుమారు 2వేల మందికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. సమీపంలో ఆలయాలు కూడా ఉన్నాయి. అటు భక్తులు, ఇటు విద్యార్థులతో ఎప్పుడూ సందడి ఉంటుంది. కానీ, ఆ ప్రదేశంలో ఓ అధికార పార్టీ చోటా నేత వైన్ దుకాణాన్ని ఏర్పాటుచేశారు. దీంతో ఆ ప్రాంతంలో మందుబాబుల ఆగడాలు శ్రుతిమించిపోతున్నాయి. నడిరోడ్డుపైనే వాహనాలను నిలిపి వేస్తూ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇంతా జరుగుతున్నా అధికారులు మౌనం పాటిస్తున్నారు.

ఎమ్మెల్సీకి రూ.10 లక్షల ఆఫర్

నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మద్యం వ్యాపారం రోజుకు రూ.లక్షల్లో జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో వైన్‌షాపు ఏర్పాటుకు నిబంధనలు ఒప్పుకోవు. దీంతో ఈ ప్రాంతంలో ఎలాగైనా మద్యం వ్యాపారం చేసేందుకు ఓ చోట నేత జిల్లాకు చెందిన ఎమ్మెల్సీకి రూ.10 లక్షలు సమర్పించుకున్నాడు. అలాగే, టీడీపీకి చెందిన మరో కార్పొరేటర్‌కు రూ.5 లక్షల వరకూ ఇచ్చాడు. దీంతో వారి ఆదేశాలతో ప్రైవేట్ స్కూళ్లకు సుమారు 70 మీటర్లలో స్థానిక ఎక్సైజ్ అధికారులు నిబంధలను సడలించి వైన్ షాపు ఏర్పాటుకు అనుమతులు ఇచ్చేశారు. అధికారులు సైతం తమ వంతు సహకారం అందించినందుకు మామూళ్లు పుచ్చుకున్నారన్న ఆరోపణలున్నాయి.

ఫిర్యాదు చేసినా..

ప్రైవేట్ స్కూళ్ల సమీపంలో ఉన్న విజయలక్ష్మి వైన్‌షాపు వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్థానికులు ఎక్సైజ్ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈనెల 7వ తేదీన స్థానికులు కె.లక్ష్మణ్‌రావ్ ఆధ్వర్యంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వారు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. కానీ, ప్రైవేట్ స్కూళ్లకు పర్మిషన్ లేదని, దీంతో షాపుకు అనుమతి ఇచ్చామని అధికారులు అంటున్నారు. అనుమతి లేని స్కూళ్లలో వేలాది మంది విద్యార్థులు ఎలా చదువుకుంటున్నారు? వారి భవిష్యత్తు ఏంటి? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్సైజ్ అధికారుల తీరుపై కోర్టును ఆశ్రయిస్తామని స్థానికులు చెబుతున్నారు.

నా దృష్టికి రాలేదు

చిట్టినగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపు ఏర్పాటు చేశారన్న విషయం నా దృష్టికి రాలేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పక విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం.

– సత్యప్రసాద్, ఎక్సైజ్ ఏసీ

సినిమాకు తీసుకెళ్లలేదని..

- కాల్వలోకి దూకి వివాహిత ఆత్మహత్యాయత్నం
- భార్య కోసం కాల్వలో దూకిన భర్త
- ఇద్దరి ప్రాణాలు కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్



కాల్వలోకి దూకిన భార్యభర్తలు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : సినిమాకు వెళ్దామంటే భర్త నిరాకరించాడని ఓ వివాహిత కాల్వలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం జరిగింది. వాంబేకాలనీకి చెందిన తిరుపతమ్మ, రాజారెడ్డికి ఆరు నెలల కిందట ప్రేమ వివాహం జరిగింది. ఆదివారం సినిమాకు వెళ్దామని తిరుపతమ్మ తన భర్తను కోరింది. అందుకు అతను నిరాకరించాడు. కోపంతో ఇంటి నుంచి ధర్నాచౌక్ వద్దకు చేరుకున్న తిరుపతమ్మ అక్కడి రైవస్ కాల్వలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమెను అనుసరిస్తూ వచ్చిన భర్త రాజారెడ్డి తనకు ఈత రాకపోయినా కాపాడేందుకు కాల్వలో దూకాడు. ధర్నాచౌక్‌లో విధి నిర్వహణలో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ ఏ.శ్రీనివాసులు దంపతులు కాల్వలో దూకడాన్ని గమనించి కాపాడి, సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు.



కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు

కానిస్టేబుల్‌ను అభినందించిన జాయింట్ సీపీ

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తిరుపతమ్మ, రాజారెడ్డి దంపతులను కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులును జాయింట్ సీపీ బీవీ రమణకుమార్ అభినందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి దంపతుల ప్రాణాలకు కాపాడిన కానిస్టేబుల్ పేరును అవార్డుకు సిఫార్సు చేస్తున్నట్లు ప్రకటించారు. దంపతులిద్దరితో మాట్లాడి తగాదాలు లేకుండా కలిసిమెలిసి జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కంచి శ్రీనివాసరావు, సీఐలు సత్యనారాయణ, పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం స్వాధీనం

కంకిపాడు (పెనమలూరు) : బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మోపిదేవి సమీపంలోని ఓ రైస్‌మిల్లు నుంచి 140 మూటలు (ఒక్కో మూట 25 కిలోలు) బియ్యం లోడు మినీవ్యాన్ విజయవాడలోని ఓ కళాశాల వద్దకు వెళ్తూ, ఉయ్యూరులోని ఓ దుకాణంలో 60 మూటలను దిగుమతి చేశారు. చలివేంద్రపాలెం వద్ద ఓ మీడియా ప్రతినిధి ఇచ్చిన సమాచారం ఆధారంగా వ్యాన్‌ను తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా బిల్లులు లేకుండా 80 మూటలు బియ్యం ఉన్నట్లు గుర్తించారు. బియ్యం లోడు ఉన్న మినీవ్యాన్‌ను తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. డెప్యూటీ తహసీల్దార్ చందన దుర్గాప్రసాద్, ఆర్ఐ సురేష్, వీఆర్వో సుబ్రహ్మణ్యం బియ్యాన్ని పరిశీలించారు. అది రేషన్ బియ్యం కాదని నిర్ధారించారు. బిల్లులు లేకుండా బియ్యం రవాణా సాగించటంపై పౌరసరఫరాల శాఖ అధికారులతో ఫోన్‌లో సంప్రదింపులు జరిపారు.

వారి సూచన మేరకు బిల్లులు లేకుండా రవాణా ఇకపై చేయమని వ్యాన్ డ్రైవర్ కర్రా కోటేశ్వరరావు నుంచి రాతపూర్వక అంగీకారపత్రాన్ని రాయించుకుని వాహనాన్ని పంపించి వేశామని ఆర్ఐ సురేష్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వ్యాన్ డ్రైవర్, మోపిదేవిలోని రైస్‌మిల్లు యజమానికి సూచనలు ఇచ్చామని, బిల్లులతో వాహనాలను రాకపోకలు సాగించాలని ఆదేశించామని వివరించారు.

అమ్మవారి ఆలయంలో నగలు చోరీ

కృష్ణలంక (విజయవాడ తూర్పు) : స్థానిక కృష్ణలంక రాణిగారితోటలో ఉన్న అమ్మవారి దేవాలయంలో ఆదివారం చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి ఆలయంలోకి చొరబడి అమ్మవారి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు చోరీచేసి పారిపోయాడు. వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయ అర్చకుడు శ్రీనివాసచార్య దేవాలయంలోని పరిసర ప్రాంతంలో పనులు చేసుకుంటుండగా, గుర్తుతెలియని వ్యక్తి అమ్మవారిని దర్శించుకునేందుకు లోపలికి వెళ్లాడు. కొద్దిసేపటికి బయటకు వచ్చి పరారయ్యాడు. అనుమానం వచ్చిన అర్చకుడు ఆలయం లోపలికి వెళ్లి చూడగా, అమ్మవారి బంగారు నగలు కనిపించలేదు. పోలీసులకు సమాచారం అందించగా, వారు ఘటనాస్థలాన్ని పరిశీలించి ఆధారాలే సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. అమ్మవారి పాపిడిబిళ్ల, మూడు ముక్కుపుడకలు, రెండు సూత్రాలు, బొట్టుబిళ్ల చోరీకి గురయ్యాయని, వీటి విలువ రూ.80వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

పసికందును కాటేసిన విషజ్వరం

- న్యూరాజరాజేశ్వరీపేటలో దారుణం
- డెంగీ లక్షణాలతో నాలుగేళ్ల బాలుడు మృతి

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ సెంట్రల్) : ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఓ పసికందు బలైపోయింది. నిరుపేదలు జీవిస్తున్న ప్రాంతంపై అధికార యంత్రాంగం చిన్నచూపు చూడడంతో ఓ తల్లి కడుపుకోతకు గురై తల్లడిల్లిపోగా, ఆ కుటుంబ సభ్యులు రోడ్డునపడి బోరున విలపించే పరిస్థితి ఏర్పడింది. న్యూరాజరాజేశ్వరీపేటకు చెందిన కొంటా యశ్వంత్ (4) డెంగీ లక్షణాలతో మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబంతో పాటు ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలముకున్నాయి.

ఆడుతు పాడుతూ తిరుగుతూనే..

న్యూఆర్‌ఆర్‌పేట కనకదుర్గమ్మ గుడి ఆర్‌ఎస్ సెంటర్ రెండో వీధిలో నివసిస్తున్న కొంటా ధనుంజయ, సోనీ దంపతులకు ఐదుగురు సంతానం. వీరిలో చివరివాడైన యశ్వంత్ (4) స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో నర్సరీ చదువుతున్నాడు. రోజూ చలాకీగా ఆడుతూ పాడుతూ తిరిగే యశ్వంత్‌కు మూడు నెలల క్రితం జ్వరం రావడంతో ఆస్పత్రిలో చూపించి వైద్యం అందించారు. తిరిగి శుక్రవారం కూడా జ్వరం రావడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయిస్తున్నారు. శనివారం ఉన్నట్లుండి యశ్వంత్‌కు వాంతులు, విరేచనాలు రావడంతో భయపడిన తల్లిదండ్రులు స్థానికుల సాయంతో మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ యశ్వంత్ పరిస్థితిని గుర్తించిన వైద్యులు ప్లేట్‌లేట్స్ తగ్గిపోతున్నాయి, పరీక్షలు చేసి చికిత్స వెంటనే ప్రారంభించాలన్నారు. కూలి పనులు చేసుకునే యశ్వంత్ తల్లిదండ్రుల వద్ద అంత డబ్బు లేకపోవడంతో వారు స్థానిక నాయకులను ఆశ్రయించారు. వారి దీనావస్థను గుర్తించిన ఐద్వా మహిళా నాయకురాలు రాయపాటి నాగమణి, ఇతర స్థానిక పెద్దలంతా డబ్బులు వసూలు చేసి ఆదివారం యశ్వంత్‌కు పరీక్షలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, శనివారం అర్ధరాత్రి బాలుడు మృతిచెందాడు. తమ కుమారుడు కానరానిలోకాలకు వెళ్లిపోయాడని తెలియడంతో ఆ తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదించారు.



యశ్వంత్ మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు

ప్రాంతాలు మారినా తీరని కడుపుకోత

ధనుంజయ్ కుటుంబాన్ని మృత్యువు ఎప్పటి నుంచో వెంటాడుతోంది. వారి మూడో కొడుకు ఏడేళ్ల క్రితం ఇదే విధంగా విషజ్వరం సోకి మృతిచెందాడు. దీంతో వారు ఈ ప్రాంతాన్ని విడిచి తిరుపతికి వెళ్లిపోయారు. ఆ తరువాత అక్కడ పుట్టిన మరో ఇద్దరు పిల్లలు కూడా అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో మిగిలిన ఇద్దరు కుమారులను తీసుకుని రెండేళ్ల క్రితం న్యూఆర్‌ఆర్ పేటకు వచ్చేశారు. ఇప్పుడు యశ్వంత్‌ను విషజ్వరం మింగేసింది. తమ కొడుకు మరణం కోసమే తాము తిరిగి వచ్చినట్లుందని, నివాసాల మధ్య చెత్త, మురుగు, దోమలతో అల్లాడిపోతున్నామని, ఏ ఒక్కరూ తమను పట్టించుకోలేదని యశ్వంత్ తల్లిదండ్రులు, స్థానికులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

సాక్షి

మన కైకలూరు

4 కృష్ణాజిల్లా | సోమవారం | ఆగస్టు | 21 | 2017

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : జి.శ్యామలరాజు - 9010855504 ; ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సాథి	20-08-17	25-08-17
శ్రీనివాస	20-08-17	25-08-17
కనకదుర్గ	20-08-17	25-08-17
శ్రీవాణి	20-08-17	25-08-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	20-08-17	25-08-17
శివశివాణి	20-08-17	25-08-17

ఈ రోజు


విద్యుత్ బిల్లుల చెల్లింపు

- **కైకలూరు :** మండలంలోని ఆలపాడు, సోమేశ్వరం గ్రామాల్లో ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ శ్రీనివాసరావు చెప్పారు.
- **మండవల్లి:** మండవల్లి విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద సో ఉదయం తొమ్మిది గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్‌కలెక్టర్ ఎస్.వి. సురేష్ తెలిపారు.
- **ముదినేపల్లి రూరల్ :** ముదినేపల్లి వార్పు రోడ్డులో ఉదయం 9గంటలనుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ మన్నన్ తెలిపారు.

వీవీపీ డైరీ

- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.
- తహసీల్దార్ పి. మధుసూదనరావు, ఎంపీడీవో వి. పూర్ణచంద్రరావు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.
- **ముదినేపల్లి రూరల్ :** ఎంపీడీవో కె.మణికుమార్,తహసీల్దార్ ఎం.సూర్యారావు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :

వెంకటరమణ	ఆనందోబ్రహ్మ
విజయలక్ష్మి	జయజానికి నాయక
మాగంటి	ఓ రాజు ఓ మంత్రి
ముదినేపల్లి:	
పూర్ణిమా థియేటర్	లై

నరకానికి నకళ్లు ఈ రోడ్లు!

మండవల్లి : మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి. పలుచోట్ల రోడ్లపై వర్షం నీరు నిలిచి వాహన దారులు, పాదాచారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాకపోకలు సాగించడానికి పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు.

- వర్షాలకు దెబ్బతిన్న వైనం
- వాహనదారుల అవస్థలు
- నిధులు మంజూరయినా పట్టించుకోని అధికారులు
- పనులు ప్రారంభించాలని ప్రజల డిమాండ్

స్థానిక స్టేషన్‌రోడ్‌లో ఆర్‌అండ్‌బీ రోడ్ వెంబడి వర్షం నీరు నిలిచి ప్రజలు నానా తంటాలు పడ్డారు. ఈ ప్రాంతంలో రైల్వేస్టేషన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, పెట్రోల్ బంక్ ఉన్నాయి. అనుక్షణం ఇక్కడ ప్రజలు అధికసంఖ్యలో తిరుగుతుంటారు. రాత్రి సమయంలో రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు రోడ్డు పక్కన నిలిచిన వర్షం నీటితో ఇక్కట్లు పడుతున్నారు.





మండవల్లిలో స్టేషన్‌రోడ్డు వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డుపై నిలిచిన వర్షం నీరు, అయ్యవారిరుద్రవరంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు

అస్తవ్యస్తంగా అయ్యవారిరుద్రవరం రోడ్డు

మండలంలోని అయ్యవారిరుద్రవరం జెడ్పీ రోడ్డు పూర్తిగా దెబ్బతింది. రోడ్డు అంతా గుంతలు పడి రాకపోకలు సాగించడానికి వాహనదారులు, పాదాచారులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిస్తే ఈ రహదారిపై రాకపోకలు సాగించడానికి నరకయాతన పడుతున్నారు. ముదినేపల్లి మండలం చిగురుకోట నుంచి మండవల్లి వరకు ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ భూమిపూజ చేశారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

గ్రామసభలపై నిర్లక్ష్యమేలా?

మండవల్లి : కీలకమైన గ్రామసభలను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి ఎల్.ఎస్.భాస్కరరావు, మండల కమిటీ సభ్యులు ఆరోపించారు. విలేకరులతో వారు

సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి

మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ గ్రామ సభలను వీడియో తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామసభలు నిర్వహించని, హాజరుకాని అధికారులు, సర్పంచులపై చర్యలు తీసుకున్న రోజే గ్రామ సభల లక్ష్యం నెరవేరుతుందన్నారు. గ్రామ సభలను తూతూమంత్రంగా జరపడం చట్టాన్ని ఉల్లంఘించడమేనన్నారు. జూలై 1న మూడో విడతగా జరగాల్సిన గ్రామసభలు కైకలూరు, ముదినేపల్లి, కలిదిండి మండలాల్లో అధికారులు నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. మండవల్లి గ్రామసభలో 5,6గురు, కొన్ని గ్రామాల్లో ఒకరు, ఇద్దరు కొన్ని గ్రామాల్లో ఎవ్వరూ పాల్గొనలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబర్ 3వ తేదీనుంచి జరిగే నాలుగో విడత గ్రామసభలకు అధికారులు, రాజకీయ నాయకులు ప్రతి గ్రామంలోనూ పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అర్జీని పంచాయతీరాజ్ శాఖామాత్యులు, సంబంధిత ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. సభ్యులు తెంటు అప్పారావు, బండారు భావన్నారాయణ, కలిదిండి సుబ్బరాజు, మారగాని పెదబాబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ముదినేపల్లి రూరల్ : జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నేతలు ఆదివారం కోరారు. సంఘం సమావేశం ముదినేపల్లిలోని కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర కౌన్సిలర్ బేతాళ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పీఆర్సీ బకాయిలు పీఎఫ్ ఖాతాకు వెంటనే జమచేయడంతో పాటు2017 జనవరి డీఏ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలులోకి తెచ్చి పదోన్నతులు కల్పించాలన్నారు. సంఘం మండల శాఖ అధ్యక్షుడు అగొల్లు హరికృష్ణ మాట్లాడుతూ సాధారణ జీవితబీమా బాండ్లు వెంటనే జారీ చేయాలన్నారు.ప్రభుత్వ బదిలీలు నిలిపివేసి డీఈవో పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వాలన్నారు.ఈ సమస్యలపై సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పాండురంగారావుకు విజయవాడలో ఆదివారం ఉదయం జరిగిన సమావేశంలో వినతిపత్రం ఇచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరామన్నారు. సమావేశంలో నేతలు బి.జాన్సన్ బాబు, ఆర్.శ్రీహరి, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్యామలాంబ మాలధారణ దీక్ష ప్రారంభం

కైకలూరు : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కైకలూరు శ్యామలాంబ అమ్మవారి మాలధారణ దీక్షలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి మాలను కైకలూరుకు చెందిన చుక్కా శ్రీనివాసరావు ధరించారు. అర్చకులు రుద్రపాక భీమశంకరశర్మ, చావలి సూర్యనారాయణమూర్తి మాలధారణ చేశారు. శ్యామలాంబ దేవస్థాన ఆలయ చైర్మన్ జంపన రామలింగరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ మేనేజరు శింగనపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 30 వరకు మండల దీక్ష, సెప్టెంబరు 10 నుంచి సెప్టెంబరు 30 వరకు అర్ధమండలి దీక్ష, సెప్టెంబరు 21 నుంచి 30 వరకు నవదిన దీక్షలు జరుగుతాయని అన్నారు. ఆలయ ధర్మకర్త వడ్లమన్నాటి పాండురంగారావు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



శ్యామలాంబ అమ్మవారి మాల ధరించిన చుక్కా శ్రీనివాసరావు

లావాదేవీలు సబ్ పోస్టాఫీసుల్లో నిర్వహించండి

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ ఎల్.దేవానందం

కైకలూరు : గ్రామీణ ప్రాంతాల బ్రాంచీ పోస్టాఫీసుల్లో లావాదేవీలను కైకలూరు, గుడివాడ, నూజివీడు నియోజకవర్గాల్లో ఇకపై సబ్‌పోస్టాఫీసుల్లో కొనసాగించాలని గుడివాడ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.దేవానంద్ చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 16వతేదీ నుంచి గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కారణంగా బ్రాంచి పోస్టాఫీసులు పనిచేయడం లేదన్నారు. బ్రాంచి పోస్టాఫీసులో అందించే సేవలు సేవింగ్స్, బీమా పథకాలు, ఎస్‌బీ, ఆర్డీ, టీడీ, ఎస్‌ఎస్‌ఏ, ఆర్‌పీఎల్‌ఐ పథకాల లావాదేవీలు, అదే విధంగా ఉత్తరాలు, రిజిష్టరు, స్పీడ్ పోస్ట్, మనియార్డర్లు, వాల్యు పేయబుల్ పోస్టు, వీపీపీ, సీవోడీలను దగ్గరలో ఉన్న సబ్‌పోస్టాఫీసులో తీసుకోవాలని ఆయన తెలిపారు.

గంగానమ్మ..చల్లంగా చూడమ్మా



కైకలూరులో జరిగిన జాతరలో పాల్గొన్న వైఎస్సార్ సీసీ సమన్వయకర్త డీఎన్నార్,



మండవల్లి మండలం లింగాలలో గంగానమ్మ జాతర

కైకలూరు : శ్రావణమాసంలో చివరి ఆదివారం గంగానమ్మ జాతరలు ఆయా గ్రామాల్లో ఘనంగా జరిగాయి. కై కలూరు బైపాస్ రోడ్డులో పూరాతన గంగానమ్మ గుడిలో జాతర అంగ రంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి గుడి వద్ద కోలాహలం కనిపించింది. అమ్మ వారికి వేడి వేడి నైవేద్యాలను భక్తులు సమర్పించారు. సింహద్రి రాంబాబు ఆధ్వర్యంలో మహాకుంబా భిషేకం జరిగింది. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, సీఐ రవికుమార్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వైస్సార్ సీపీ నేత నిమ్మల సాయి, జట్టి శ్యామ్, తెలగంశెట్టి శ్రీనివాస రావు, పూలా రాజీ, ఆలయ నిర్వాహకులు తులశీ పూర్ణచంద్రరావు, కోటి పాండురంగారావు, నరసింహారావు, అంజి, శ్యామ్, సుబ్బు, చిన్నా పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా జాతర



ముదినేపల్లిలో గంగానమ్మ జాతర ఊరేగింపు

పందిరిపల్లిగూడెంలో...

మండలంలోని పందిరిపల్లిగూడెం కొల్లేటి గ్రామంలో గంగానమ్మ జాతర అత్యంత వైభవోపేతంగా జరిగింది. గరక డప్పుల వాయిధ్యాలు, శక్తి వేషదారణలతో జాతరను అత్యంత ఘనంగా నిర్వహించారు. కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల కొల్లేరు సంఘం ప్రధాన కార్యదర్శి బలే ఏసురాజు, పెంచికమలద్రు సర్పంచి జయమంగళ సుబ్బ రాజు, ఎంపీటీసీ సభ్యుడు బలే లక్ష్మణరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మండవల్లి మండలంలో

లింగాల(మండవల్లి): మండలంలోని లింగాల గ్రామంలో గంగానమ్మ జాతర ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఆత్మూరి సీతారామయ్య, చందు సత్యనారాయణ, చందు రంగయ్య, చందు శ్రీనివాస రావు, చల్లగురువుల వీరమోహనరావు పాల్గొన్నారు.

ముదినేపల్లి మండలంలో

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో గంగానమ్మ జాతరలు ఘనంగా జరిగాయి. శ్రావణమాసంలో జాతరలు నిర్వహించడం సంప్రదాయం. బలి ఇచ్చేందుకు పలువురు భక్తులు జీవాలతో సహా ఊరేగింపులో పాల్గొన్నారు. చిగురుకోట, వాడవల్లి, చినకామనపూడి, వైవాక గ్రామాల్లో గంగానమ్మ జాతరలు యువకులు ఆనందోత్సాహాలతో నిర్వహించారు.

ప్రయాణం ప్రమాదమే!

- శిథిలావస్థకు చేరిన వంతెన
- దెబ్బతిన్న ఇనుప రేకు
- భయపెడుతున్న అడుగు భాగం
- ఆందోళనలో ప్రజలు



పోలరాజ్ చానల్‌పై దెబ్బతిన్న ఐరన్ వంతెన



రేకు దెబ్బతిని కన్పిస్తున్న వంతెన అడుగుభాగం

మండవల్లి :

మండలంలోని అయ్యవారిరుద్రవరం గ్రామంలో పోలరాజ్ చానల్‌పై నిర్మించిన వంతెన ప్రమాదభరితంగా మారింది. ఈ వంతెన నిర్మించి సుమారు 25 సంవత్సరాలు అయ్యింది. దీనిపై నుంచి గ్రామస్తులు పండించిన ధాన్యం దిగుబడులు, ఎరువులు వాహనాలపై వెళుతుంటాయి. స్కూల్, కాన్వెంట్ విద్యార్థులు వివిధ పట్టణాలకు వాహనాలపై వెళుతుంటారు. గ్రామస్తులంతా ఇదే వంతెనపై రాకపోకలు సాగిస్తుంటారు. ఇది ఐరన్ పోల్స్‌తో నిర్మించిన వంతెన.నిర్మించినపుడు వంతెనకు ఐరన్ స్తంభాలు వేసి పైన ఇనుపరేకు వేశారు. ఇనుప రేకు పూర్తిగా దెబ్బతినడంతో ఇటీవల ఏడాదిక్రితం మళ్లీ రేకు వేశారు. అయినప్పటికీ అది పాడైపోయింది. తుప్పుపట్టి రేకు తినేసింది. దీంతో వంతెన అడుగుభాగం కన్పిస్తుంది. దీనిపై వాహనదారులు రాకపోకలు సాగించడానికి జంకుతున్నారు.పాదాచారులు వంతెనపై రాకపోకలు సాగించడానికి భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణంలో కాళ్లు ఇనుప రేకు, వంతెన అడుగు భాగానికి మధ్యలో ఇరుక్కుపోతాయోనని బెంబేలెత్తుతున్నారు. అధికారులకు పలుసార్లు చెప్పినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వంతెన అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలయానికి పోటెత్తిన భక్తులు



స్వామి వారి పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

ముదినేపల్లి రూరల్ : జిల్లాలో ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు ఆదివారం పోటెత్తారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ఆవరణ కిటకిటలాడింది. స్వామిపుట్టలో పాలు పోసేందుకు, దర్శించుకునేందుకు అధిక సమయం వేచి ఉండాల్సి వచ్చింది. పాలపొంగళ్లశాల వద్ద నైవేద్యాలు తయారు చేసేందుకు మహిళలు పోటీపడ్డారు. గోకులంలోని గోవులకు పసుపు కుంకుమలతో పూజలు చేశారు.ఆలయ చైర్మన్ పరసా విశ్వేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షణ చేశారు.

పంట కాలువ పక్కన చెరువు తవ్వకాలు



పంటకాలువ పక్కన పొక్లెయిన్‌తో చేపల చెరువు తవ్వకాలు

అయ్యవారిరుద్రవరం(మండవల్లి) : మండలంలోని అయ్యవారిరుద్రవరంలో పంట కాలువ పక్కన చేపల చెరువు తవ్వకాలు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధలకు విరుద్ధంగా చెరువు తవ్వకాలు నిర్వహిస్తున్నా ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 7 ఎకరాల్లో చెరువు తవ్వకాలు జరుగుతున్నాయి. పంట కాలువ పక్కన చేపల చెరువు కారణంగా నీరు కలుషితమౌతుందని వాపోతున్నారు. ఈ కాలువ ద్వారా మండవల్లి, కైకలూరు మండలాలలోని పలు గ్రామాలకు మంచినీరు వెళ్లవలసి ఉంది. అధికారులు అనుమతులు ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.

దూరవిద్యతో ఉన్నత చదువులు

గుడివాడ టౌన్ : విద్యను మధ్యలో మానివేసిన వారు తిరిగి ఉన్నత చదువులు చదువుకోడానికి దూరవిద్య ఎంతగానో ఉపయోగపడుతుందని ఏపీపీఎస్‌ఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎన్.అక్బర్ ఆలీ అన్నారు. ఆదివారం స్థానిక బాబూ సిద్ధార్థ, నవప్రహర్ష ఒకేషనల్ కళాశాలల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వివిధ కారణాల వలన విద్యలో డ్రాప్‌అవుట్స్ అయిన వారు దూరవిద్య ద్వారా 10వ తరగతి, ఇంటర్ కోర్సుల్లో చేరి ఉన్నత చదువులకు వెళ్లే అవకాశం ఉందని, దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. బాబూ సిద్ధార్థ కళాశాల కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, నవప్రహర్ష కళాశాల ప్రిన్సిపాల్ కె.అనిల్, ప్రసాద్ పాల్గొన్నారు. పూర్తి వివరాలకు బాబూ సిద్ధార్థ, నవప్రహర్ష కళాశాలలను సంప్రదించవలసిందిగా కోరారు.

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ.300 దర్శనం టికెట్లు ఈ నెల 28వ తేదీ నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** అక్టోబర్ 9వ తేదీ నుంచి నవంబర్ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబర్ నెలలో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాద పద్మారాధన :** ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000
- తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి.
- దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6గంటల రకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

సాహిత్య తోరణాలు పుస్తకావిష్కరణ

విజయవాడ కల్చరల్ : సజీవ జీవన స్రవంతే సాహిత్యమని ప్రజానటుడు కర్నాటి లక్ష్మీనరసయ్య అన్నారు. జయంతి పబ్లికేషన్ వ్యవస్థాపకుడు జయంతి పెరుమాళ్లు 93వ జయంతి సందర్భంగా మువ్వల సుబ్బరామయ్య రచించిన 'సాహిత్య తోరణాలు' పుస్తకావిష్కరణ సభ మెగల్రాజపురంలోని కల్చరల్ సెంటర్‌లో ఆదివారం జరిగింది. ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ సాహిత్యం జన జీవితంలోకి రావాలన్నారు. దేశ చరిత్ర తెలుసుకోవడానికి సాహిత్యం ఉపయోగపడుతుందన్నారు. కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ సాహిత్య గ్రంథాలు దేశ భవిష్యత్‌ను నిర్ణయిస్తాయన్నారు. మువ్వల సుబ్బరామయ్య సునిశిత పరిశీలనా శక్తితో సాహిత్యంపై అనేక పుస్తకాలు రచించారని కొనియాడారు. జయంతి పబ్లికేషన్ ద్వారా తెలుగు సాహిత్యం, ప్రాచీన సాహిత్యం, అనువాద సాహిత్యం పుస్తకాల ప్రచురణలో ప్రముఖ పాత్ర పోషించారని అభినందించారు. చినుకు రాజగోపాల్ మాట్లాడుతూ నేటి యువతకు విలువలతో కూడిన సాహిత్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. సాహిత్యకారుడికి నిరంతర పరిశీలనాశక్తి అవసరమని, అది మువ్వల సుబ్బరామయ్య రచనలో కనిపిస్తుందని కొనియాడారు. సాహితీవేత్త బొడ్డపాటి చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయుడు దాసరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సాహిత్యతోరణాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కర్నాటి లక్ష్మీనరసయ్య, శివనాగిరెడ్డి

వీఐపీ డైరీ

- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం ఉదయం మచిలీపట్నం, మధ్యాహ్నం నుంచి విజయవాడలో ఉంటారు.
- బందరు పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు హైదరాబాద్‌లో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు, జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓ ఎన్.వి.వి.సత్యనారాయణ మచిలీపట్నంలో జరిగే మీకోసం కార్యక్రమంలో పాల్గొంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం నిర్వహిస్తారు.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ జరుగుతుంది.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	95, 103, 114
చికెన్ విత్ స్కిన్	:	184
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	194

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గుంటూరు/విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

38.2°/24.0° / 31.1/24.6

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	బతుకు చిత్రం
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	జనపథం
మ.12.00	ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.30	క్రైమ్ స్టోరీ
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు



మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

చావు కథ.. శ్మశాన వ్యథ!

మరణం.. బంధాలను వీడి.. బాధను మిగిల్చే క్షణం. పుట్టిన వాడు గిట్టకమానడు.. మరణించిన వేళ కన్నీటిధారతో అశ్రునివాళి అర్పిస్తాం. ఇది బతుకున్న అందరూ సాగించే క్రతువే. ఓ గ్రామంలో మాత్రం వర్షాకాలంలో ఎవరైనా మరణిస్తే.. గిట్టిన వారిని తలచుకుని పడే బాధకంటే.. దహనసంస్కారాల కోసం పడే వేదనే ఎక్కువగా ఉంటోంది. శ్మశానవాటిక లేక దశాబ్దాలుగా ఆ ఊరి జనం పడుతున్న ఆవేదన వర్ణనాతీతం. ఎప్పటికి ఈ బాధ తీరేనో.. వేదన వీడేనో వేచిచూడాలి.


ఏటికి వరద రావడంతో మృతదేహాన్ని పడవలో తరలిస్తూ..

- కట్టెకాలాలంటే.. అష్టకష్టాలే..
- దశాబ్దాలుగా వేధిస్తున్న వైనం
- శ్మశానవాటిక స్థలం లేక గోళ్లమూడి వాసుల అవస్థలు
- అన్ని వర్గాలదీ ఇదే పరిస్థితి
- ఏటికి వరదొస్తే శవాన్ని పడవలో తరలించాల్సిందే..

నందిగామ : ఆ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందినా కట్టె కాలేందుకు అడుగు భూమి లేని దుస్థితి. మృతదేహాన్ని కాల్చాలన్నా, పూడ్చాలన్నా.. సంబంధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఎదుర్కొనే కష్టాలు అన్నీ..ఇన్నీ కావు. శవాన్ని భుజాన వేసుకొని దారి కూడా సక్రమంగా లేని మార్గంలో నరక యాతన పడాల్సిన దుస్థితి. ఈ దుస్థితి ఏ ఒక్క వర్గానికో పరిమితం కాలేదు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు.. ఇలా అందరికీ బాధలు తప్పడం లేదు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఈ సమస్య గ్రామస్తులను వెంటాడుతూనే ఉంది. నందిగామ మండల పరిధిలోని గోళ్లమూడి గ్రామస్తుల దీనావస్థ ఇది.

ఏరే శ్మశానవాటిక

గ్రామంలో హిందువులకు శ్మశానవాటిక కోసం ఎటువంటి స్థలం లేదు. గ్రామంలో మహాప్రస్థానం లేకపోవడంతో కట్టెకాలాలంటే సమీపంలోని వైరా ఏరుకు వెళ్లాల్సిందే. ఏటి ఒడ్డునే దహన సంస్కారాలు నిర్వహిస్తుంటారు. అయితే వర్షాకాలం వచ్చిందంటే వారి కష్టాలు పగోడికి కూడా రాకూడదనిపిస్తుంది. ఏటికి నీరొస్తే ఏకంగా పడవలో వెళ్లి దహన సంస్కారాలు నిర్వహించాలి. కాడితో శవాన్ని మోసుకొచ్చి పడవలో ఇసుక దిబ్బను అన్వేషిస్తూ వెళ్లి ఎక్కడ ఒడ్డు కనిపిస్తే అక్కడ దహన సంస్కారాలు నిర్వహించి తిరిగి గ్రామానికి చేరుకోవాల్సిందే.

ముస్లింలు మరో ఊరు వెళ్లాల్సిందే..

హిందువుల పరిస్థితి ఇలా ఉంటే, ముస్లిం సోదరుల దుస్థితి మరింత దయనీయం. వీరి మతాచారం ప్రకారం శవాన్ని పూడ్చి పెట్టాల్సిఉంటుంది. ఇందు కోసం గ్రామంలో ఎటువంటి స్థలం లేకపోవడంతో ఏకంగా మూడున్నర కిలోమీటర్లు ప్రయాణించి రుద్రవరం గ్రామానికి చేరుకొని అక్కడ ఖననం చేయాల్సి వస్తోంది. ప్రభుత్వ పెద్దలు స్పందించి శ్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని కోరుతున్నారు.

స్థలం ఉన్నా తొలగని కష్టాలు

గ్రామంలో వైరా ఏటి ఒడ్డున ఉన్న స్థలాన్ని క్రైస్తవులు శ్మశానవాటికగా వినియోగించుకుంటున్నారు. అయితే, ఈ స్థలంలో అధిక శాతం కోతకు గురైంది. ఇక అక్కడకు వెళ్లేందుకు సరైన దారి కూడా లేకపోవడంతో వారికి సైతం కష్టాలు తప్పడం లేదు.

ప్రభుత్వం స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలి



గ్రామంలో శ్మశానవాటిక స్థలం లేకపోవడం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి కనీసం రెండు ఎకరాల స్థలం కేటాయిస్తే, అందరికీ మేలు జరుగుతుంది. వర్షాకాలం లో మా కష్టాలు వర్ణనాతీతం – గాదెల వెంకటేశ్వరరావు (బాబు), గోళ్లమూడి

ఎవరైనా చనిపోతే మా పరిస్థితి దారుణం



వర్షాకాలం వచ్చిందంటే మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించడం ఓ ప్రహసనంగా మారుతోంది. వైరా ఏటికి వరద వస్తే మరింత దయనీయంగా ఉంటోంది. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి శవాన్ని దహనం చేయాల్సివస్తోంది.

–సూర్యదేవర సూర్యనారాయణ, గోళ్లమూడి

ఉన్న స్థలాన్ని అందరూ ఉపయోగించుకోవచ్చు



గ్రామంలోని అన్ని వర్గాల వారు వినియోగించుకునేందుకు సర్వే నంబరు 162లో 1.53 ఎకరాల స్థలం ఉంది. ఇందులో కొంత కోతకు గురైనా, ఇంకా 73 సెంట్ల స్థలం ఉంది. దారి కోసం రైతుల వద్ద నుంచి దాదాపు 60 సెంట్ల స్థలం సేకరించాం. దీని అభివృద్ధికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం. అన్ని వర్గాల వారు ఈ స్థలాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటాం.

– శ్రీరామకృష్ణ, తహసీల్దార్

ముస్లింలకు హామీలే గానీ.. అభివృద్ధి లేదు

- వైఎస్సార్ హయాంలోనే ముస్లింలకు లబ్ధి
- ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్తార్ అలి



లబ్బీపేట (విజయవాడ తూర్పు) : నంద్యాలలో జరుగుతున్న ఉపఎన్నికల్లో రాజకీయ నాయకులు ముస్లింలపై వరాల జల్లు కురిపిస్తున్నారని, కానీ రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధి ఏమాత్రం జరగడం లేదని ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్తార్ అలి అన్నారు. లబ్బీపేటలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ముస్లింలు ఏ పార్టీకి అనుకూలం కారని, ముస్లింలను ఎవరు ఆదరిస్తారో, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతారో వారి వెంట నిలబడటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. నేడు ముస్లింలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని అభిమానిస్తున్నారంటే, ఆయన వల్ల ఎంతో మంది జీవితాల్లో వెలుగులు ప్రకాశించాయని చెప్పారు. నాలుగు శాతం రిజర్వేషన్ వల్ల ఎంతో మంది ముస్లింలు లబ్ధి పొందారని పేర్కొన్నారు. ప్రస్తుతం ముస్లింలు అత్యంత దయనీయ స్థితిలో జీవనం గడుపుతున్నారని, వారికి కావాల్సింది తాత్కాలిక ఉపశమనం కాదని, ఏదైనా జీవితాంతం గుర్తుంచుకునేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ఓట్ల కోసం ఆశలు చూపి, వారి జీవితాలను అంధకారంలో నెట్టే ప్రయత్నం చేయొద్దని, ముస్లీంలను కరేపాకులా వాడుకునే పద్ధతి మార్చుకోవాలని ముఖ్తార్ అలీ కోరారు.

సబ్‌జైలు ఖైదీలతో ఇంటి పని

- జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసబాబు విచారణ


సబ్‌జైలులో తనిఖీలు చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ శ్రీనివాసబాబు

గుడివాడ టౌన్ : సబ్ జైల్లో ఖైదీలుగా ఉన్న వారిని క్వార్టర్స్ మరమ్మతులకు జైలర్ వినియోగించిన సంఘటన ఆదివారం పట్టణంలో వెలుగుచూసింది. సేకరించిన వివరాల ప్రకారం.. స్థానిక సబ్‌జైల్ జైలర్‌గా పనిచేస్తున్న దుర్గారావు రిమాండ్ ఖైదీలుగా ఉంటున్న ఐదుగురిని ఇంటి మరమ్మతు పనులకు వాడారు. దీనిని గమనించిన మీడియా.. వార్తను వెలుగులోకి తేవడంతో జూనియర్ సివిల్ జడ్జి సబ్‌జైల్‌ను తనిఖీ చేసి వివరాలు సేకరించారు. దీనిపై జైలర్‌ను వివరణ కోరగా ఆదివారం సెలవు దినం కావడంతో మంచి ప్రవర్తన కలిగిన ఖైదీలను ప్రభుత్వానికి సంబంధించిన క్వార్టర్స్‌ను బాగుచేయించేందుకు వినియోగించిన మాట వాస్తవమేనన్నారు. రికార్డులు తనిఖీ చేసిన అనంతరం న్యాయమూర్తి శ్రీనివాసబాబు మాట్లాడుతూ ఖైదీలను బయట పనులకు వినియోగించినట్లు మీడియా ద్వారా తెలుసుకున్న న్యాయశాఖ వెంటనే తనిఖీలు నిర్వహించిందన్నారు. ఖైదీల నుంచి వివరాలు తెలుసుకున్నామని, మండల లీగల్ సెల్‌కు నివేదిక సమర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

సమయపాలనతోనే అభివృద్ధి సాధ్యం

ఏపీపీఎస్సీ చైర్మన్ పి.ఉదయభాస్కర్

గుడ్లవల్లేరు (గుడివాడ) : సమయపాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ పి.ఉదయభాస్కర్ పేర్కొన్నారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల 16వ స్నాతకోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఉదయభాస్కర్ మాట్లాడారు. అమెరికా, యూరప్ దేశాలు అభివృద్ధి చెందాయంటే అక్కడ ప్రజలు అవలంబించే సమయపాలనే కారణమని పేర్కొన్నారు. మనదేశం అభివృద్ధి చెందుతూనే ఉండటానికి కారణం కేవలం సమయపాలన పాటించకపోవటమేనన్నారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో ఇంజినీరింగ్ కళాశాలల్లో పనిచేసేతత్వం ఉన్న విద్యార్థులు కేవలం 15 శాతం మేరకే ఉన్నారని నివేదికలు చెబుతున్నాయన్నారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో మాత్రం తనకు 80 శాతం వరకు విద్యార్థులు పని చేసే తత్వంతో కనబడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణ, సహ కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, ప్రెసిడెంట్ వి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ కేవీ కృష్ణారావు, సలహాదారుడు డాక్టర్ ఎస్ఆర్‌కే రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నాగేశ్వర రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్రబాబు, విభాగాధిపతులు డాక్టర్ ఎం.కామరాజు, ప్రసాద్, అధ్యాపకులు, గ్రాడ్యుయేట్స్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నాతకోత్సవం


విద్యార్థికి పట్టా అందజేస్తున్న ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ ఉదయభాస్కర్

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల 16వ స్నాతకోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొంది ఆనందానుభూతులు పొందారు. కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ పి.ఉదయభాస్కర్ చేతుల మీదుగా విద్యార్థినీ, విద్యార్థులు పట్టాలను అందుకున్నారు. పట్టభద్రులైన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథి ఉదయభాస్కర్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

నటరాజుకు నాట్య నివేదన



ఆకట్టుకున్న బృంద నాట్యం



శివపూజకు సిరిసిరిమువ్వలు చిగురించాయి. కూచిపూడి వైభవాన్ని తమ నాట్య విలాసంతో కళ్లముందుంచాయి. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, ఎస్ ఫైన్ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఆదివారం జరిగిన 'శివ ధృమము' నృత్యరూపకం కూచిపూడి నాట్యవైభవాన్ని చాటింది. నాట్యాచార్యులు మురుమళ్ల సురేంద్రనాథ్ నృత్య దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ రూపకం కైలాసాన్ని కళ్లముందు ఆవిష్కరించింది. కైలాసాన పార్వతీ పరమేశ్వరులు శివతాండవం చేయడం, పరవశంలో శివుడి కాలికి ఉన్న మువ్వ జారి భూమిపై పడటం, ఆది కూచిపూడి గ్రామంగా మారటం, ఆ ప్రాంతంలో సిద్ధేంద్రయోగి నాట్యానికి ఊపిరిపోయడం, భగవదత్తమైన కళకారులు భాగవతులుగా మారడం, పరమ భాగవతోత్తముడు త్యాగరాజస్వామి వద్ద భాగవతులు శ్రీకృష్ణ తత్వాన్ని వివరిస్తూ నృత్య ప్రదర్శన చేయడం, కళాకారుల కోరిక మేరకు త్యాగయ్య తనకు ఇష్టమైన ఆనందభైరవి రాగాన్ని కూచిపూడి భాగవతులకు ఇచ్చివేయడం, భామాకలాపం, సత్యభామ విరహం, అష్టవిధ నాయికల నృత్య సంప్రదాయం, చిన్న గ్రామంలో పుట్టిన కూచిపూడి నాట్యకళ విశ్వవ్యాప్తం వరకూ సాగడంతో ఈ నృత్యరూపకం ముగుస్తుంది. కూచిపూడి నాట్య సంప్రదాయాన్ని పాటిస్తూ సూత్రధారులు కథను ప్రారంభించడంతో రూపకం ప్రారంభమవుతుంది. గురువుగా సురేంద్రనాథ్, శివుడిగా లోహిత, పార్వతిగా అంజని, త్యాగరాజస్వామిగా ప్రసాదరావు, నర్తకీమణులుగా చాతుర్య, అక్షర, రాజ్యలక్ష్మి, వాత్సల్య నృత్యాన్ని అభినయించారు. దీనికి రచన దండిభొట్ల వెంకట నారాయణమూర్తి, సంగీతం దండిభొట్ల శ్రీనివాస్ వెంకటశాస్త్రి అందించగా, కార్యక్రమాలను సంగీత కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరాజన్ ప్రారంభించారు. కళాశాల మృదంగం విద్వాంసుడు విజయకుమార్ కార్యక్రమాలను నిర్వహించారు.

– విజయవాడ కల్చరల్



ఓ చెలి.. కోపమా..

పల్లవసేవ రాష్ట్ర అధ్యక్షుడిగా శివరామ్



పెనమలూరు : రాష్ట్ర పల్లవసేవ అధ్యక్షుడిగా తాడిగడప గ్రామానికి చెందిన నాగిడి శివరామ్‌ను నియమించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో ఆ వివరాలు తెలిపారు. ఇటీవల భీమవరంలో జరిగిన రాష్ట్ర సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని వివరించారు. ప్రధాన కార్యదర్శిగా పశ్చిమగోదావరి జిల్లా వారితిప్ప గ్రామానికి చెందిన వర్రే నాగరాజును, వివిధ జిల్లాలకు చెందిన మరో 9 మంది కార్యవర్గ సభ్యులను నియమించారని తెలిపారు. అగ్నికుల క్షత్రియులను సంఘటితం చేసి హక్కుల కోసం పోరాడతామని, వచ్చేనెల నుంచి జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి కార్యవర్గాలు ఎన్నుకుని, సంఘాన్ని బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

భూ బకాసురులు



ఆలయానికి చెందిన భూమిని తవ్వి చెరువులా మార్చిన దృశ్యం



శిథిలావస్థకు చేరిన ఈ ఆలయం అక్రమ తవ్వకాలతో కూలిపోయే పరిస్థితికి చేరింది

జానెడు జాగా కనిపిస్తే చాలు.. గుడిని, గుడిలో లింగాన్ని కూడా మింగేస్తున్నారు కొందరు టీడీపీ నాయకులు. గుంటూరు రూరల్ మండలంలోని గోరంట్ల గ్రామంలో ఇద్దరు అధికార పార్టీ నాయకులు కోటి రూపాయలు విలువచేసే ఆలయ భూములు దోచుకోవడంతో పాటు అడ్డగోలుగా మట్టిని తవ్వేయడం చర్చనీయాంశమైంది. భూమిని అక్రమంగా తవ్వుకున్న ఓ టీడీపీ నేత.. మరో నేతకు దానిని అమ్ముకోవడం వివాదంగా మారింది.

- గోరంట్లలో టీడీపీ నేతల స్వాహాపర్వం
- కోటి విలువచేసే భూమి కబ్జా
- రాత్రికిరాత్రే తవ్వకాలు
- టీడీపీ నేతల సంస్థలకు మట్టి విక్రయం

గుంటూరు రూరల్ : గుంటూరు రూరల్ మండలంలోని గోరంట్ల గ్రామంలో సర్వే నంబర్ 508, 513, 514, 515లో సుమారు 1,500 గజాల స్థలాన్ని 2006లో కల్పతరువు–2 వెంచర్ నిర్వాహకులు నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి అప్పగించారు. అందులో అప్పట్లో గ్రామానికి చెందిన ప్రజలు వినాయకుడు, కనకదుర్గమ్మ ఆలయం నిర్మించుకుని పూజలు చేసేవారు. కాలక్రమంలో గ్రామ శివారుల్లో ఉండే గుడి ఆలనాపాలన కరువైంది. అటువైపు ఎవరూ రాకపోవడంతో ప్రభుత్వానికి చెందిన భూమిపై స్థానిక టీడీపీ నేతల కన్ను పడింది. ఇంకేముంది రాత్రికిరాత్రే భారీ పొక్లెయిన్లు తెచ్చి గుడి చుట్టూ ఉన్న ఆలయ భూమిని సుమారు 15 అడుగుల లోతు తవ్వేశారు. సుమారు రూ.కోటి విలువచేసే భూమిని గ్రామానికి చెందిన ఇద్దరు టీడీపీ నేతలు తవ్వుకున్నారని గ్రామస్తులంతా ముక్కున వేలేసుకుంటున్నారు. 1,500 గజాల్లో సుమారు 15 అడుగుల లోతు చెరువును తలపించేలా తవ్వేశారు. మట్టిని టీడీపీ నేతకు చెందిన సంస్థకు విక్రయించారు. ఈ తవ్వకం వల్ల ఆలయం పట్టులేక ఒరిగి పడిపోయే స్థితికి చేరుకుంది. ఇంతా జరుగుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవకపోవడం విచారకరమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

మామూళ్ల మత్తులో..

రెవెన్యూ అధికారులుఈ అక్రమ తవ్వకాల్లో టీడీపీ నేతలతో కలిసి కుమ్మక్కవుతున్నారని గ్రామంలో ప్రచారం జరుగుతోంది. ఇలాగే, గ్రామంలోని పలుచోట్ల ప్రభుత్వ భూములు ఆ ఇద్దరు నాయకుల ఆధ్వర్యంలో తవ్వకాలు సాగించారని సమాచారం. ప్రభుత్వ భూములు ఎక్కడ ఉంటే అక్కడ గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు సాగిస్తూ ప్రభుత్వానికి నష్ట కలిగిస్తున్నారని గ్రామానికి చెందిన ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి గుడిని, గుడికి చెందిన భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రాణంతీసిన సరదా

- పులిగడ్డవార్పు వద్ద నదిలో మునిగి పాలిటెక్నిక్ విద్యార్థి మృతి
- రెండుసార్లు లోతుకు వెళ్లి... మూడోసారి నీటమునిగి..



హరిప్రసాద్ మృతదేహం

పులిగడ్డ (అవనిగడ్డ) : సరదాగా స్నానానికి వెళ్లిన పాలిటెక్నిక్ విద్యార్థి నీటమునిగి మృతిచెందిన ఘటన ఆదివారం పులిగడ్డలో జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం.. ప్రకాశం జిల్లా పెదలోరవీడు మండలం కర్రోకు గ్రామానికి చెందిన తోపాటి హరిప్రసాద్ (16) దివిసీమ పాలిటెక్నిక్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అవనిగడ్డలోని కొత్తపేట రోడ్డులో ఉన్న బీసీ కళాశాల విద్యార్థుల వసతీ గృహంలో ఉంటున్నాడు. తన స్నేహితులు విజయవాడకు చెందిన దిగమర్రు సాయి, అమరావతికి చెందిన గాలం వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా వెల్లటూరు మండలం చంపాడుకు చెందిన చర్ల యుగంధర్‌తో కలిసి ఆదివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా పులిగడ్డ వార్పు వద్ద ఓఎన్‌జీసీ వేసిన కాజ్‌వే పక్కన కృష్ణానదిలో స్నానం చేయాలనుకున్నారు.

రెండుసార్లు లోతుకెళ్లి..

మిత్రులతో కలిసి స్నానానికి వెళ్లిన హరిప్రసాద్ రెండుసార్లు లోతులోకి వెళ్లి ఒడ్డుకు వచ్చాడు. మిగతా వారిని కూడా లోపలకు రమ్మన్నాడు. వారు భయపడటంతో హరిప్రసాద్ ఒక్కడే మరోసారి లోతుకు వెళ్లి స్నానం చేస్తూ అదృశ్యమయ్యాడు. మిగిలినవారు కంగారుపడి రక్షించమని కేకలు వేస్తూ రోడ్డుపైకి వచ్చారు. విషయం తెలుసుకున్న వెంటనే డీఎస్పీ ఖాదర్‌బాషా ఘటనాస్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లతో గాలించారు. కొద్దిసేపటికి హరిప్రసాద్ మృతదేహం దొరకడంతో ఒడ్డుకు తీసుకొచ్చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు ఎస్‌ఐ మణికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ముగ్గురు వసతీ గృహంలో చెప్పకుండానే బయటకు వచ్చినట్టు తెలిసింది.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జనంపై ఆర్థిక భారం మోపడం ఒక్కటే మార్గమని పాలకులు నిర్ణయానికి వచ్చేశారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం పన్నులు పెంచడంతోనే సాధ్యమని పాలకులు భావించడంతో పన్నుల మదింపు సర్వే కొనసాగుతోంది. ఆగస్టు నెలాఖరు నాటికి సర్వే పూర్తిచేయాలన్న ఆదేశాలు ఉన్నా.. పరిస్థితి అనుకూలంగా లేదు. సర్వే సిబ్బందికి ఇచ్చే భత్యం తక్కువగా ఉండటంతో నెలకొన్న అసంతృప్తి.. రోజుకు యాభై ఇళ్లు కూడా సర్వే చేయలేకపోవడం తదితర సమస్యలు కొనసాగుతున్నాయి.


ఇంటి పన్ను మదింపు సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

‘మదింపు’ కుస్తీ.. సర్వే సుస్తీ!

ఇంటి పన్ను మదింపు సర్వేలో ఇక్కట్లు

- ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశాలు
- రోజుకు 50 గృహాలు కూడా పూర్తికాని వైనం
- ఆధార్ నంబరు ఇచ్చేందుకు గృహ యజమానుల విముఖత

మచిలీపట్నం :

జిల్లా ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో భారం మోపేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. గతంలో ప్రతి సంవత్సరం పాత ఇంటి పన్నుపై 5 శాతం పెంచుతూ పన్నులు విధించే వారు. టీడీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల అభివృద్ధికి స్థానికంగానే వనరులు సమకూర్చుకోవాలనే నిబంధన విధించింది. ఈ నేపథ్యంలో ఇంటి పన్నుల మదింపు ప్రక్రియ చేపట్టాలని గత ఏడాది నవంబరులో ఆదేశాలు జారీ చేసింది. తాజాగా పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆగస్టు నెలాఖరు నాటికి ఇంటి పన్నుల మదింపును పూర్తి చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది గృహాల సర్వే నిర్వహిస్తున్నా వేగవంతంగా జరగటం లేదు.

జిల్లాలో 970 పంచాయతీలు, 2,400లకుపైగా ఆవాసాలు ఉన్నాయి. ప్రతి పంచాయతీలోనూ అన్ని గృహాలకు ఇంటి పన్ను మదింపును చేయాల్సి వస్తోంది. ఇంటి స్థలం, గృహం ఉన్న విస్తీర్ణం రెండింటినీ కలిపి ఎంత మేర ఇంటి పన్ను విధిస్తారో లెక్క తేల్చి దానికి ఆధార్ నంబరు అనుసంధానం చేసి జియో ట్యాగింగ్ చేయాల్సి ఉంది. ఈ పని కోసం ఒక్కొక్క గృహానికి రూ.8 ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మైనర్, మేజర్ పంచాయతీల్లో ఒక్కొక్క గృహాన్ని సర్వే చేసేందుకు కనీసంగా ముగ్గురు సిబ్బంది అవసరమవుతున్నారు. ఈ ముగ్గురు సిబ్బంది పగలంతా శ్రమించినా 50 గృహాలకు మించి సర్వే చేయలేకపోతున్నారు. 50 గృహాలు సర్వే చేస్తే రూ.400 మాత్రమే వస్తోంది. ఈ రూ.400 ముగ్గురు సిబ్బందికి ఎలా ఇవ్వాలనేది పంచాయతీ కార్యదర్శులు తేల్చుకోలేని పరిస్థితిలో ఉండగా, ఇంత తక్కువ మొత్తంలో నగదు ఇస్తే తాము సర్వే నిర్వహించమని సిబ్బంది తెగేసి చెబుతున్నారు. దీంతో ఇంటి పన్ను మదింపు కార్యక్రమం ముందడుగు వేయటం లేదు.

ప్రజల్లో ఆందోళన

ఇప్పటి వరకూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పన్నులు తక్కువగానే ఉన్నాయి. జియో ట్యాగింగ్ ద్వారా ఇల్లు, ఇంటి పరిసరాలను సైతం కొలిచి ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తుండటంతో ఇంటి పన్నులు భారీగా పెరుగుతాయనే భయం గ్రామీణులను వెంటాడుతోంది. జియోట్యాగింగ్‌కు ఆధార్ అనుసంధానం చేస్తుండటంతో కొన్ని గృహాల యజమానులు ఆధార్ నంబరు ఇచ్చేందుకు ఆలోచిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. ఉదాహరణకు గతంలో రూ.300 ఇంటి పన్ను ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇది మూడురెట్లు పెరుగుతుందనే భయం ప్రజలను వెంటాడుతోంది. జియోట్యాగింగ్ చేయాలంటే 4జీ కనెక్షన్ ఉండాలి. కొంత మంది పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వద్ద 4జీ కనెక్షన్ లేకపోవటంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్‌లో త్వరితగతిన ఇంటి పన్ను మదింపు వివరాలు నమోదు కాని పరిస్థితి నెలకొంది. ఇన్ని ఇబ్బందుల మధ్య ఈ నెలాఖరు నాటికి ఇంటి పన్నుల మదింపు కార్యక్రమం పూర్తి కాదనే వాదన పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగుల నుంచి వినిపిస్తోంది.

రేపటి నుంచి చిన్మయ మిషన్‌లో మందిర ప్రతిష్టా మహోత్సవాలు

సూర్యారావుపేట (విజయవాడ సెంట్రల్) : సూర్యారావుపేటలోని దాసరివారి వీధిలో చిన్మయ మిషన్ ఆశ్రమంలో ఈ నెల 22వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు విజయాంజనేయ స్వామి మందిర ప్రతిష్టా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ మిషన్ ఆచార్యుడు ప్రధమేషానంద ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 22న పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, 23న నిత్య హోమం, వాస్తుపూజ, క్షీరాధివాసం, పంచగవ్యాధివాసం, మంత్రపుష్పం, 24న యంత్ర ప్రతిష్ట, బింబప్రతిష్ట, చిన్మయ విజయ వినాయక, విజయాంజనేయ, విజయరాజేశ్వరి విగ్రహాల ప్రతిష్ట, మహాపూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం జరుగుతాయని పేర్కొన్నారు. 25న గణపతి హోమం, పూజ, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 25 నుంచి 29వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు సుబ్రహ్మణ్య దీక్షితులు నిర్వహణలో వినాయక పూజ, భజన, జప, సత్సాంగ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిభావంతుల వద్దకే పురస్కారాలు

- మున్సిపల్ కమిషనర్ ఎస్.ప్రమోద్‌కుమార్
- దండమూడి దంపతులకు అచీవ్‌మెంట్ అవార్డు


దండమూడి దంపతులను సత్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎన్.ప్రమోద్‌కుమార్

గుడివాడ టౌన్ : ప్రతిభావంతులను పురస్కారాలు ఎతుక్కుంటూ వస్తాయని మున్సిపల్ కమిషనర్ ఎన్.ప్రమోద్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కిన్నెర కాంప్లెక్స్‌లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఏర్పాటు చేసిన అవార్డుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకుడిగా, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా దండమూడి సీతారామస్వామి విద్యార్థులకు చేసిన సేవలు, అఖిల భారత స్త్రీ సమఖ్య స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా, మాంటిస్సోరి సంఘం సంయుక్త కార్యదర్శిగా ఆయన సతీమణి దండమూడి జయలక్ష్మి సేవలను గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్య, సామాజిక, ఆధ్యాత్మిక, కళా రంగాలతో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా సమాజ సేవ చేసే వారికి ఈ పురస్కారం అందజేస్తామని సంస్థ సీఈవో బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దింట్యాల పద్మావతి, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిరస ప్రధానంగా సాగిన హరికథాగానం


రామ రావణ యుద్ధం కథను గానం చేస్తున్న బుర్రా పద్మనాభశాస్త్రి

విజయవాడ కల్చరల్ : ఆదిభట్ల నారాయణదాసు శిష్య, ప్రశిష్యులు సత్యనారాయణపురంలోని సీతారామ కల్యాణ మండపంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నారాయణదాసు 154వ జయంతి ఉత్సవాలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రఖ్యాత కథకులు నారాయణదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్ని హరికథా గానం చేసి తమ భక్తిని చాటుకున్నారు. చివరిరోజు కార్యక్రమాల్లో తిరుపతికి చెందిన ఎం.రాముడు శ్రీరామ జననం కథను వినిపించారు. రేపల్లెకు చెందిన నిరాఘాటం పద్మావతి భక్తమార్కండేయ కథను వినిపించారు. తెనాలికి చెందిన చందు భాస్కర్‌రావు మహాభారత ఘట్టం కథను వినిపిస్తూ సకలనీతి సారం మహాభారతమని విశదీకరించారు. విజయవాడకు చెందిన బుర్రా పద్మనాభశాస్త్రి, రామ రావణ యుద్ధం కథను శ్రావ్యంగా గానం చేశారు. చివరిగా గుంటూరుకు చెందిన కోట సచ్చిదానందశాస్త్రి, కృష్ణతత్వాన్ని వివరిస్తూ ద్రౌపతిమానసంరక్షణ కథను వినిపించారు. కార్యక్రమాలను ప్రారంభించిన కోట హరికథాపీఠం కార్యదర్శి కేవీ శివయ్యశాస్త్రి మాట్లాడుతూ హరికథా సంప్రదాయ విద్యను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రభల కృష్ణమూర్తి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ప్రభల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగువారి గుండెచప్పుడు హరికథని గుర్తుచేశారు. సీతారామస్వామి దేవాలయం కార్యనిర్వహణ అధికారి సీతారావమ్మ, పాలక మండలి చైర్మన్ నాళం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పురుషోత్తమ భారతి జన్మదిన వేడుకలు

విజయవాడ కల్చరల్ :

శృంగేరి శివగంగ పీఠాధిపతి పురుషోత్తమ భారతి మహాస్వామి 65వ జన్మదిన వేడుకలు 22వ తేదీ శివరామకృష్ణ క్షేత్రంలో నిర్వహించనున్నట్లు శివరామకృష్ణ క్షేత్రం ధర్మాధికారి శిష్లా హనుమత్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివగంగ పీఠాధిపతి పురుషోత్తమ భారతి స్వామి తమ చాతుర్మాస్య కాలన్ని భారతీతీర్థ మహాస్వామి ఆదేశంతో శివరామకృష్ణ క్షేత్రంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. నిత్యం పూజలు, అభిషేకాలు, శారదా చంద్రమౌళీశ్వరులకు త్రికాల పూజలు జరుగుతున్నాయన్నారు. అదే రోజు ఉదయం స్వామిని ఆహ్నిక దర్శనం (అనుష్టానం చేసే సమయం) చేసుకోవచ్చని తెలిపారు. ఆదివారం నుంచి ప్రజాసంక్షేమం కోసం ప్రతేక హోమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 22వ తేదీ పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందన్నారు. సమావేశంలో కార్యక్రమ పర్యవేక్షకులు సేతు మాధవ శర్మ. గండూరి చంద్రమౌళీశ్వరశర్మ పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య


సమావేశంలో మాట్లాడుతున్న బలరామకృష్ణమూర్తి

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : బ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొప్పవరపు వెంకట బలరామకృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమాన్‌పేటలోని చెట్లపల్లి మారుతీ ప్రసన్న కల్యాణ మండపంలో ఆదివారం సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మ ణ కార్పొరేషన్‌కు కేటాయించిన రూ.500 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరారు. కార్పొరేషన్‌లో నిధుల కొరత కారణంగా పేద బ్రాహ్మణులకు సరైన సమయంలో సహాయం అందడం లేదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి బ్రాహ్మణుడికి రుణ సహాయం అందించాలని కోరారు. సంక్షేమ కోసం కృషి చేస్తున్న తమ సమాఖ్య సేవలను కార్పొరేషన్ వినియోగించుకోవాలని సూచించారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను బీసీ కార్పొరేషన్‌లో విలీనం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను బ్రాహ్మణులు వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. విలీనం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్పొరేషన్‌ను స్వతంత్ర సంస్థగా నిర్వహించాలన్నారు. త్వరలో సమాఖ్య జిల్లా కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.శివకృష్ణప్రసాద్, సభ్యులు కె.అజయ్‌కుమార్, జి.శ్రీనివాసరావు, జి.వాసుదేవరావు, ఎస్.శ్రీనివాసశాస్త్రి పాల్గొన్నారు.

WONDER KID

వారెవ్వా.. హాసిని



మూడంకెల సంఖ్యల్లో 150 వరకూ వర్గాలు, వివిధ సంఖ్యలకు వర్గమూలాలు, మ్యాజిక్ స్క్వేర్స్ నింపడం, రసాయన శాస్త్రంలోని మూలకాల పేర్లు- కాన్ఫిగరేషన్, పుట్టిన సంవత్సరం-నెల-తేదీ ఆధారంగా వారం చెబుతూ అసమాన ప్రతిభ కనబరుస్తోంది హాసిని. సీతారామపురానికి చెందిన ఏడేళ్ల చిన్నారి మున్నంగి హాసిని గణితం, రసాయనశాస్త్రం, జనరల్ నాలెడ్జిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం హాసిని గణిత ప్రదర్శన నిర్వహించారు. దేశాలు, రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లను తడముకోకుండా చెప్పింది. ఈ ప్రదర్శనకు హాజరైన జాయింట్ పోలీస్ కమిషనర్ రమణకుమార్ చిన్నారి ప్రతిభను పరీక్షించారు. ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆమె జ్ఞాపకశక్తిని ప్రశంసించి దుశ్శాలువాతో సత్కరించారు. నాలుగు సింహాల స్థూపాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో తరగతి చదువుతున్న హాసిని క్లిష్టమైన గణిత ప్రక్రియలు చేయడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉమాశంకర్ కుమార్తె హాసిని ప్రతిభావంతురాలు కావడం గర్వకారణమన్నారు. ఏసీపీ కంచి శ్రీనివాసరావు, సీఐలు పవన్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు. – గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్)



జాయింట్ కమిషనర్ రమణకుమార్ సమక్షంలో ప్రతిభ కనబరుస్తున్న హాసిని

లహరి గుడివాడ.. తెలుగు రంగస్థలంపై కొత్త వెలుగు. కళలంటేనే ఆమడదూరం పరిగెడుతున్న యువతకు ఆదర్శంగా నిలుస్తూ.. ఒకే పరిషత్ పోటీల్లో మూడు, నాలుగు ప్రదర్శనలు, ఒకేరోజు వేర్వేరుచోట్ల రెండేసి నాటికల్లో నటిస్తూ బిజీగా ఉన్న ఆర్టిస్టు. మెకానికల్ ఇంజినీరింగ్ చేసినా, ఉద్యోగం కోసం పర్యాటకంలో పీజీ చదివినా జీవితం యాంత్రికంగా ఉండాలనుకోలేదు. సహజసిద్ధమైన సృజనను మెరుగుపరుచుకుని బుల్లితెరపై రాణించారు. అక్కడే స్థిరపడదలచుకోలేదు. రంగస్థలంపై అరంగేట్రం చేసి, నాటకకళకు అంతకిమయ్యారు. ఇటీవల తెనాలిలో అవయవదానంపై ప్రదర్శించిన 'గుప్పెడంత గుండెలో'లో నటించిన లహరి, 'సాక్షి'తో మాట్లాడారు. ఆవిశేషాలు ఆమె మాటల్లోనే.. – తెనాలి



'రంగస్థలం'కు నవీనకాంతి

లహరి గుడివాడ

INTERVIEW

సృజనపై అభిరుచితోనే అరంగేట్రం

మాది గుంటూరు. నాన్న శ్రీనివాసరావు వ్యాపారి. అమ్మ మాధవీలత ఎయిడెడ్ కాలేజీలో హిందీ అధ్యాపకురాలు. 2010లో బీటెక్ పూర్తిచేశాక, టూరిజంలో పీజీ చేశాను. కొద్దికాలమే ఉద్యోగం చేసినా మనసుకు సరిపడలేదు. అప్పుడే వివాహమైంది. మావారు రమేష్ ఫొటోగ్రాఫర్. ఒకసారి జెమినీలో 'దామిని' సీరియల్ షూటింగ్ గుంటూరులో ఆరంభించారు. ఆడిషన్‌కు వెళ్లిన నేను అనుకోకుండా అందులో విలన్ క్యారెక్టర్‌కు ఎంపికయ్యాను. 90 ఎపిసోడ్ల సీరియల్‌లో 70 నటించాను. అప్పుడే నాటక దర్శకుడు నాయుడు గోపి, సీనియర్ నటి లక్ష్మి పరిచయమయ్యారు. ఆ క్రమంలో నా అడుగులు రంగస్థలంకేసి నడిచాయి.

కళలపై ఆసక్తి తోడ్పడింది

చదువుకునేప్పుడే మైమ్, మోనో యాక్షన్‌లో ప్రవేశముంది. కొన్ని థీమ్స్ నేనే అనుకుని చేస్తుండేదాన్ని. టీవీ షోలలోనూ పాల్గొన్నాను. 2009లో ఇంజినీరింగ్‌లో ఉండగా జాతీయస్థాయిలో మైమ్, జానపద నృత్యంలో గెలిచా.



'పాదుకాపట్టాభిషేకం'లో సీతగా..

నాయుడు గోపి, సాంబ శివరావు, రవీంద్ర రెడ్డి, గోపరాజు విజయ్, సత్యనారాయణ వంటి ప్రముఖుల నాటక సమాజాల ఆదరణ లభించింది. వరికూటి శివప్రసాద్, షఫీ దగ్గర హాస్యం, సుబ్బరాజు నుంచి పౌరాణికం నేర్చుకున్నాను.

నాటకరంగమే జీవితమైంది

అవకాశాలు వెంటనే రావడంతో నాటకరంగమే జీవితమైంది. నాలుగేళ్లుగా అనేక సాంఘిక, పౌరాణిక నాటిక/నాటకాల్లో నటించాను. రెండు నిశ్శబ్దాల మధ్య, పల్లవి-అనుపల్లవి, బ్రతకనివ్వండి, బృందావనం, అంతా మనమంచికే, గుప్పెడంత గుండెలో వంటి సాంఘికాలు, పాదుకా పట్టాభిషేకం, కవయిత్రి మొల్ల, సౌదామిని, రోషనార, మనోరంజితం, పల్నాటియుద్ధం వంటి పౌరాణిక నాటకాల్లో నటిస్తున్నా. సీత, మాంచాల పాత్రలకు మంచి పేరొచ్చింది. సాంఘిక నాటకాల్లో కామెడీ పాత్రల్లో రాణిస్తూ వచ్చిన నేను, ఇప్పుడు సీరియస్ పాత్రల్లోనూ మెప్పిస్తున్నా. విజయవాడలో 'సుమధుర' హాస్యనాటికల పోటీల్లో వరుసగా ప్రథమ బహుమతి అందుకుంటూ వస్తున్నా. 'బ్రతకనివ్వండి' నాటికలో 'ఉత్తమ నటి' అవార్డు గెలిచా. నంది నాటకోత్సవాల్లో పలు ప్రదర్శనల్లో నటించాను.

రంగస్థల ప్రదర్శనలతో సంతృప్తి

ప్రస్తుతం నాటకరంగంలో మహిళా నటీమణుల కొరత కనిపిస్తోంది. మా కజిన్ సిస్టర్ అమృతవర్షిణి, నాకు అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. ఇద్దరం ఏడాదిలో 300 రోజులు ప్రదర్శనలు చేస్తున్నాం. రంగస్థలంపై ఇప్పుడు మహిళలకు అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. పట్టుదలతో నటన నేర్చుకుని, దర్శకుడు చెప్పినట్టు నటించగలిగితే రాణిస్తారు.

ఇటీవల
వేడు



వినూత్న
రైల్

స్వచ్ఛమేవ జయతే..

విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ రైల్వేస్టేషన్‌లలో స్వచ్ఛ
క్రమం చేపడుతున్నారు. ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకూ ఈ క
జరుగుతోంది. డీఆర్‌ఎం ఆర్.ధనుంజయులు, ఏడీఆర్‌ఎం కె.వేణు
వంటి ఉన్నతాధికారులు పాల్గొని కిందిస్థాయి అధికారులు, సిబ్బం
నింపుతున్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా స్టేషన్‌లోని 10 ప్లాట్‌ఫా
విశ్రాంతి మందిరాలు, తారాపేట టెర్మినల్ పార్శిల్ కార్యాలయాలన
చేస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌తో పాటు డివిజన్‌వ్యాప్తంగా
స్టేషన్‌లు, పలు రైళ్లలో ఈ కార్యక్రమం చేపట్టడమే కాకుండా ప్రయ
అవగాహన కల్పిస్తున్నారు.



విజయవాడ రైల్వేస్టేషన్‌లో అధికారులు చేపట్టిన స్వచ్ఛభారత్



ఆపరేషన్ ముస్కాన్‌లో ఓ చిన్నారిని తండ్రికి అప్పగిస్తూ..

సిబ్బ

వేసవిలో రైలు
తీర్చేందుకు డీ
సీనియర్ డ
ర్యంలోని అ
ట్నం జిల్లా)
రించి ఉన్న
రైల్వేస్టే
పంపిణీ చేశారు.
నేందుకు 'కై

ఇంటి నుంచి
షన్‌లో తిరుగు
తల్లిదండ్రు
క్రమం చేపట్
కేవీ మోహనరా
బృందం ఆ
చైల్డ్‌లైన్ బృ



పినాకినీ ఎక్స్‌ప్రెస్ రజతోత్సవం సందర్భంగా ప్రత్యేక
ంకలు (ఇన్‌సెట్‌లో) ప్రయాణికులతో కేక్ కటింగ్

వే

విజయవాడ రైల్వేస్టేషన్ వినూత్న కార్యక్రమాలతో మరింత పురోగతి సాధిస్తోంది. ఎప్పుడూ రద్దీగా ఉండే విజయవాడ జంక్షన్ మీదుగా రోజూ 350కిపైగా ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అన్ సీజన్‌లో లక్షన్నర, సీజన్‌లో రెండు లక్షల మంది ప్రయాణికులు వచ్చివెళ్తుంటారు. ఈ మేరకు ప్రయాణికులు, సిబ్బందికి ఉపయోగపడేలా, రైల్వేస్టేషన్ మరింత ప్రగతి సాధించేలా ఇక్కడి రైల్వే అధికారులు వినూత్న కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నారు. - రైల్వేస్టేషన్ (విజయవాడ)

భారత్ కార్య
కార్యక్రమం
గోపాలరావు
దిలో స్ఫూర్తి
ంలు,
ు శుభ్రం
ఉన్న వివిధ
ాణికులకు

పినాకినీ ఎక్స్‌ప్రెస్‌కు పుట్టినరోజు

విజయవాడ నుంచి చెన్నైకు రాకపోకలు సాగించేందుకు ఒక ఎక్స్‌ప్రెస్ రైలు కావాలన్న పలు వ్యాపార, కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు 1992, జూలై ఒకటో తేదీన రైలు నంబరు 12711–12712 విజయవాడ–చెన్నై–విజయవాడ పినాకినీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. అత్యంత సౌకర్యవంతమైన సీటింగ్‌తో ప్రయాణికులకు ఆహ్లాదకరమైన ప్రయాణాన్ని ఈ రైలు అందిస్తోంది. 431 కిలోమీటర్ల విజయవాడ నుంచి చెన్నైకు ప్రయాణికులను కేవలం 7 గంటల్లో చేరవేస్తోంది ఈ రైలు. ఈ రైలు రజతోత్సవాన్ని గతనెల ఒకటో తేదీన విజయవాడ రైల్వేస్టేషన్ మేనేజర్ సీహెచ్ సురేష్, ఇతర అధికారులు వైభవంగా జరిపారు. రైలును అందంగా అలంకరించడంతో పాటు ప్రయాణికులతో కేక్ కట్ చేయించి వేడుకలు చేశారు.

్బంది సేఫ్టీకి ప్రాధాన్యం

డ్రైవర్లు, గార్డులు తదితర సిబ్బంది దాహార్తిని
ఆర్ఎం ఆర్.ధనుంజయులు ఆదేశాల మేరకు
డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ నహేమియా ఆధ్వ
ధికారులు, సిబ్బంది అటు దువ్వాడ (విశాఖప
నుంచి ఇటు నెల్లూరు జిల్లా తడ వరకూ విస్త
విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ
షన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. లస్సీ, మజ్జిగ
అంతేకాదు.. సిబ్బంది బాగోగులు తెలుసుకు
హాలో' కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఉద్యోగికి
ఫోన్‌చేసి బాగోగులు అడిగి తెలుసుకుంటారు.

ఆపరేషన్ ముష్కాన్

వివిధ కారణాలతో వచ్చి విజయవాడ రైల్వేస్టే
తున్న చిన్నారుల వివరాలు తెలుసుకుని వారి
ంలకు చేర్చడానికి 'ఆపరేషన్ ముష్కాన్' కార్య
ారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన రైల్వే ఎస్పీ
వు ఆదేశాల మేరకు జీఆర్పీ సీఐ జి.రత్నరాజు
రేషన్ ముష్కాన్‌ను చేపట్టింది. రెండు నెలల్లో
ృందం సహకారంతో పలువురు చిన్నారులను
వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కలిస్తాం



ప్రయాణికుల భద్రతతో పాటు మెరుగైన సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు చేపడుతున్నాం. డివిజన్ పరిధిలోని పెద్ద స్టేషన్లతో పాటు చిన్నచిన్న స్టేషన్లలో కూడా పరిశుభ్రతకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నాం. స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నాం. దీనికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తోంది. మా సిబ్బంది, అధికారులు విశేషస్థాయిలో కృషి చేస్తూ విజయవాడ రైల్వేస్టేషన్‌ను ప్రగతి బాటలో నడిపిస్తున్నారు.
– ఆర్.ధనుంజయులు, డీఆర్ఎం



కళాకారిణి నాట్యభంగిమ



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నాట్య విన్యాసం

అంబికే త్రయంబికే..

శక్తిదాయని, పరమేశ్వరి, మహాకాళి, మహాసరస్వతి, లలితా త్రిపుర సుందరి, సర్వమానవ కోటిని శాసించే జగదాంబను స్తుతిస్తూ ప్రదర్శించిన 'త్రయంబక' నృత్యరూపకం ఆద్యంతం భక్తులను ఆనంద డోలికల్లో ముంచెత్తింది. లలితా సహస్రనామ శక్తి నేపథ్యంగా ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం నిర్వహణలో ఆదివారం విజయవాడలోని మొగల్రాజపురం సిద్ధార్థ కళాశాలలో చెన్నైకి చెందిన శ్రీదేవి నృత్యాలయం నిర్వాహకురాలు షీలా ఉన్నికృష్ణన్ బృందం ప్రదర్శించిన ఈ రూపకం వీక్షకులను భక్తిరససంద్రంలో ముంచెత్తింది. త్రయంబకలోని అంశాలు అంతర్లీనంగా సాగుతూ శక్తి ప్రాధానత్యను వివరిస్తూ రూపకం సాగింది. పుష్పాంజలితో ప్రారంభించి, లోకమాత శక్తిని ప్రార్థిస్తూ లక్ష్మీభజన్, దుఃఖ నివారణాష్టకం, అష్టలక్ష్మీ స్తోత్రం, సరస్వతి భజన, నవవర్ణకృతి, మహిషాసురమర్దిని తదితర అంశాలకు నృత్యాలను అభినయించారు. నృత్య దర్శకత్వం, నట్టువాంగం అంశాన్ని షీలా ఉన్ని కృష్ణన్, గీతం, చిత్రాంజలి కృష్ణకుమార్ సహకరించగా, హరిణి జీవిత, భైరవి వెంకటేష్, మృదుల రవికుమార్, మృణాళిని శివకుమార్, రాజదర్శిని, సితార, సంజనా రమేష్, అద్వైత తదితరులు నృత్యాలను అభినయించారు. కార్యక్రమాలను కళాపీఠం కార్యదర్శి చివుకుల సుందరరామశర్మ, తెలుగు అధ్యాపకులు కె.మన్మథరావు నిర్వహించారు.
– విజయవాడ కల్చరల్





జగజ్జనని కైమోడ్పులివే..

Education

■ **BACKLOGS? DETAINTED?** B.Tech, Diploma, Any Degree, P.G., Inter, 10th, D/B Pharmacy, Ph.D In 6months, Tutions : B.Tech, Diploma, Inter. ✆ 9014122266 [B-581145]

RAJASTHAN VIDYAPEETH UNIVERSITY
DISTANCE EDUCATION
B.TECH / DIPLOMA
(Civil, Mech, Elect, Comp: Sc, Chem, Automobile, etc.)
MBA/MCA/MSc/BBA/BCA
AUTHORISED STUDY CUM EXAM CENTRE
DEEPTHI ACADEMY
KAKINADA. 0884-2369677
98487 37777

■ **Kids Special Education :** మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నక ల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-884471]

■ **Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 81848 04474, 95738 86603. [P-73]

Real Estate

■ **కంచికచర్ల, జి.కొండూరు, NH-9కి, ORRకి** దగ్గరగా తారురోడ్డు ఫేసింగ్, నివాసాల మధ్య తక్కువ ధర, చ।।గ।। 3,500/-& 4,500లకే ప్లాట్లు కలవు. నో బ్రోకర్స్. ✆ 78932 07732. [B-24]

FLAT FOR SALE

■ **SFT** 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కీసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

■ **Gannavaram, Vijayawada, Sai Constru**ctions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]

PLOT FOR SALE

■ **కంచికచర్ల ఊరులో ఇళ్ళ ప్రక్కన** చ।।గ।। 5,500/- మాత్రమే మరియు మైలవరం హైవే ప్రక్కన ఇళ్ళ మధ్యలో చ।।గ।। 2,500/- సంప్ర ✆ 89197 42927 [B-454]

■ **కృష్ణాజిల్లా అమరావతికి దగ్గర కంచికచర్ల** సమీపంలో చ।।గ।। రూ. 2000 నుండి పూర్తి డెవలప్‌మెంట్‌తో ప్లాట్లు అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: ✆ 8143113399. [B-884180]

■ **విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ।।గ।। రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 96403 08635 [B-364]


TO-LET COMMERCIAL

■ **ఎనికేపాడు, B.V. రావు కళ్యాణమండపం** ప్రక్కన, NHకు 2వ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 850 Sft. కమర్షియల్ స్పేస్ ఆఫీసులకు, గోడౌన్‌లకు అద్దెకు ✆ 99661 64112 [B-599074]

Services

■ **LED, LCD, ఫ్రిజ్‌లు, ACలు** అన్ని కంపెనీలు, సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCDలు, సోనీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036 [B-453]

BUSINESS OFFER



■ పెట్టుబడి పెట్టుకోగల్గి కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్ ఉన్నట్లయితే ప్రాజెక్ట్ వర్కు ద్వారా ప్రతినెలా అధిక ఆధాయం సంపాదించే అవకాశం. కరిముల్లా, CPT. 98485 07542, 84668 90923 [G-609588]

GOLD FINANCE



■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర।। ✆ 9642796420, 9642796421 [O-595421]

WEIGHT LOSS

■ 5వారాలలో డైట్ లేకుండా **8-10 KG** ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మల బద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14247]

Wanted

■ ప్రముఖ **MNC** కంపెనీలో పని చేయుటకు యువతీ యువకులు కావలెను. వ: 18-28 Qly : 10th నుండి PG వరకు, ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత వసతి కలదు. ✆ 88854 93140 [B-517]

■ **Wanted teachers: Eng., PS, NS, Social** for up to 10th, mostly B.Ed req., Dr. J.Frank Davis High School (E.M), Nidumolu, Movva (M) ✆ 9160123427,9052544333. [B-1788]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94939 78211 [B-0062]

■ స్వగృహ ఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ & గర్ల్స్ కావలెను. వయస్సు : 30 సం।।లోపు , Q : 10th క్లాస్ ✆ 99498 45000 [B-1104]

■ **విజయవాడలోని ఆఫీస్‌లో పనిచేయు టకు** అనుభవం గల సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు టాయ్‌లెట్ క్లీనర్స్ కావలెను. సంప్ర : ✆ 98853 27462 [B-983]

■ **కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో** మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■ **ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో** నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597421]

■ **విజయవాడలోని ప్రముఖ సంస్థ నందు** 5.00 pm- 9.30 pm వరకు పార్ట్‌టైమ్‌తో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 97039 95405, 74162 23111 [G-597300]

■ **VJA సిటీలోని అన్ని ఏరియాలలో పనిచేయుటకు** సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్‌కీపింగ్ స్టాఫ్, హెల్పర్స్, ఆఫీస్ బాయ్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 88019 53666. [B-609464]

■ **Govt. Regd. విజయవాడ, భారత్ కంపెనీ** నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 24 సం।।లోపు స్త్రీ/పు కావలెను. Q : 10th-డిగ్రీ ఆకర్షణీయమైన జీతం + రూం ఫ్రీ. ఇం : ఈ రోజు రేపు. ✆ 82976 03175 [B-434]

■ **మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్ వర్క్స్** రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారం వారం పేమెంట్స్ Qlf : 10th ఆపైన, VJA ✆ 79938 21967, 88977 64285 [B-446]

■ **మీరు నిరుద్యోగుల : అయితే** మా కంపెనీ వ్యాపార ప్రకటనలు SMS (r) పాంప్లేట్స్ ద్వారా పంపుటకు స్త్రీ+పు అభ్యర్థులకు 10 మందికి అవకాశం కలదు. ఫుల్‌టైం+పార్ట్‌టైం. అవకాశం కల్పించబడును. (Mobile Free) ఆకర్షణీయమైన జీతం. Ph: 95735 98367. [R-222]

■ **విజయవాడ డబ్బావాలా కొరకు టూ** వీలర్ కలిగిన చురుకైన యువకులు కావలెను. Part Time only. జీతం + పెట్రోల్ ✆ 7893 640 640 [B-546]

■ **కేశినేని కార్గో క్యారియర్స్ కొరకు** అనుభవజ్ఞులైన (HTV) లైసెన్స్‌డ్ డ్రైవర్స్ కావలెను. ఒరిజినల్ లైసెన్స్‌తో సంప్రదించండి. 9618272233 [H-616924]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కల్తీ పచ్చళ్లకు కేరాఫ్ మంగళగిరి

ఎన్ని కూరలు, మాంసాహారం తిన్నా తెలుగువారి భోజనంలో పచ్చడి ఉండాల్సిందే. నాలుకు సర్రుమనకపోతే జిహ్వా చావదు. ఇప్పటికీ అనేక మంది ఇంట్లో కూరవండినా తొలుత ఆవ కాయ, మాగాయ, ఉసిరికాయ.. ఏదో ఒక పచ్చడితో తొలిముద్ద తినడం అలవాటు. గతంలో ప్రతి ఇంటిలో పచ్చడిని పట్టుకొనే వారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో సమయం లేక కొనుగోలు చేసి తినకతప్పడం లేదు. మంగళగిరిని కేంద్రంగా చేసుకుని పచ్చళ్ల తయారీ కంపెనీలు బూజు పట్టి, పాచి కుళ్లిపోయిన వాటిని ప్యాక్ చేసి సొమ్ము చేసుకుంటున్నా అధికారుల్లో చలనం లేదు.

- విజిలెన్స్ తనిఖీల్లో బయటపడినా ఆగని తయారీ
- విజిలెన్స్ అధికారుల రహస్య తనిఖీలు
- ఆహార కల్తీ నియంత్రణ అధికారుల నియంత్రణ శూన్యం
- అధికారుల కళ్లకు గంతలు కట్టిన మామూళ్లు





ఎగుమతికి సిద్ధమైన పచ్చళ్ల డబ్బాలు (ఇన్‌సెట్‌లో) డ్రమ్ములలో బూజు పట్టిన పచ్చడి

మంగళగిరి : కల్తీ పచ్చళ్లకు తయారీ కేంద్రంగా మంగళగిరి మారింది. పట్టణంలోని సుమారు వందకు పైగా కేంద్రాలున్నాయి. వీటికి అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడం విశేషం. ఏళ్ల తరబడి జీరో వ్యాపారం కోట్లలో సాగుతోంది. గత నెలలో కొత్తపేటలోని పచ్చళ్ల తయారీ కేంద్రంపై విజలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు ఒళ్లు జలదరించే వాస్తవాలు వెలుగు చూశాయి. బూజు పట్టి కుళ్లి, పాచి పట్టిన పచ్చళ్ల డ్రమ్ములు బయటపడ్డాయి.

ఎక్కడ తనిఖీలు చేసినా మీడియాకు సమాచారమిచ్చి వివరాలు అందించే విజలెన్స్ అధికారులు పచ్చళ్ల కేంద్రాల్లో తనిఖీల్ని రహస్యంగా ఉంచడం వెనుక మతలబు ఏమిటో అంతుచిక్కడం లేదు. పచ్చళ్ల తయారీలో కల్తీ నూనె వాడుతున్నా చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇక ఆహార కల్తీ నియంత్రణ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. అసలు ఎన్నింటికి అనుమతులున్నాయో అధికారులకు తెలియకపోవడం విశేషం.

మామూళ్ల మత్తులో అధికారులు

మామూళ్లు అందుతున్న కారణంగానే విజిలెన్స్, ఆహార కల్తీ నియంత్రణ శాఖల అధికారులు కన్నెత్తి చూడటం లేదు. దీంతో కేంద్రాల నిర్వాహకులు మరింత రెచ్చిపోయి కల్తీమయం చేసిన పచ్చళ్లను అమ్మి కోట్ల రూపాయిల్ని ఆర్జిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాల్ని భక్షిస్తున్నారు. పట్టణంలోని కేంద్రాల్లో తయారు చేసి వాటిని ఆటోనగర్‌లోని గోడౌన్‌లకు తరలించి అక్కడ నుంచి గుంటూరు, విజయవాడలతో పాటు అనేక జిల్లాలను ఎగుమతి చేస్తుండడం విశేషం. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పచ్చళ్ల తయారీ కేంద్రాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

అగ్రిగోల్డ్ యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న ప్రభుత్వం

భవానీపురం (విజయవాడ పశ్చిమం) :

అగ్రిగోల్డ్ యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొమ్ము కాస్తోందని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దోనేపూడి శంకర్ విమర్శించారు. లక్షల మంది ఖాతాదారుల నుంచి వేల కోట్ల రూపాయలు వసూలు చేసి బోర్డ్ తిప్పేసిన అగ్రిగోల్డ్ సంస్థకు తెలుగుదేశం, ప్రభుత్వం

సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి శంకర్

వత్తాసు పలకడం వెనుక మర్మమేమిటని ప్రశ్నించారు.భవానీపురంలోని పున్నమిఘాట్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన అగ్రిగోల్డ్ బాధితుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. నంద్యాల ఉప ఎన్నికలో గెలుపు కోసం రూ.కోట్లు కుమ్మరిస్తున్న అధికార టీడీపీ, ఆత్మహత్యలకు పాల్పడ్డ అగ్రిగోల్డ్ బాధితులకు పరిహారం చెల్లించలేదా అని ప్రశ్నించారు. ఖాతాదారుల ఒత్తిడి తట్టుకోలేక అగ్రిగోల్డ్ ఏజెంట్లు మానసిక ఆందోళనతో 150 మంది ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక పోరాటాల అనంతరం చనిపోయినవారి కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం ఇంత వరకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలంవేసి ఖాతాదారులకు చెల్లించాలని ఉన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం తగిన రీతిలో స్పందించకుండా తాత్సారం చేయడం యాజమాన్యానికి పరోక్షంగా సహకరించడమేనని స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది ఖాతాదారులు ఆర్థికంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ప్రభుత్వం చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు చేపట్టిన బస్సు యాత్ర ఈ నెల 26న నగరానికి చేరుకుంటుందని చెప్పారు. సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పి.మురళీకృష్ణ, కోరాడ రాంబాబు, చుక్కా లక్ష్మి, పాల్వాయి రాము, సుశీల, నాగేంద్రప్రసాద్, ఏఐటీయూసీ నగర ఉపాధ్యక్షుడు బుద్దె రాజా, సీపీఐ 27వ డివిజన్ కార్యదర్శి టి.పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

స్తంభించిన తపాలా సేవలు

- నిరవధిక సమ్మెలో గ్రామీణ ఉద్యోగులు
- ఇబ్బందుల్లో పల్లె ప్రజలు

విజయవాడ : జిల్లాలో తపాలా సేవలు స్తంభించాయి. ఉత్తర ప్రత్యుత్తరాలు, రిజిస్టర్ పోస్టులు, స్పీడ్‌పోస్టులు, ఇతర పోస్టల్ సేవలు ఐదు రోజులుగా నిలిచిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో సబ్–పోస్టాఫీసులు మూతపడటంతో చిన్నచిన్న డిపాజిట్లు, రోజువారీ డబ్బు తీసుకునే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోస్టల్ ఉద్యోగులు సమ్మె ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేశవ్యాప్తంగా గ్రామీణ తపాల సిబ్బంది ఈ నెల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయలని, 8 గంటల పని విధానం వర్తింప జేయాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలో గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కిందిస్థాయి సిబ్బంది కూడా విధులను బహిష్కరించి, సమ్మె బాట పట్టారు. పట్టణాలు, మున్సిపల్ కేంద్రాలు, గ్రామాల్లో సబ్–పోస్టుమాస్టర్లు, తపాలా బ్యాగులను రవాణా చేసే సిబ్బంది, పోస్టుమన్‌లు సమ్మెలోకి వెళ్లారు.

విజయవాడ డివిజన్‌లో 600 మంది, మచిలీపట్నం డివిజన్‌లో 375 మంది, గుడివాడ డివిజన్‌లో 350 మంది చొప్పున మొత్తం 1325 మంది సమ్మెలో ఉన్నారు. దీంతో జిల్లాలో 500 గ్రామీణ పోస్టు ఆఫీసులు, 470 పోస్టుఆఫీసుల్లో సేవలు నిలిచిపోయాయి. పోస్టాఫీసులు పనిచేయకపోవడంతో తపాలా కార్యాలయాల్లో ఎక్కడి బ్యాగులు అక్కడే నిల్వ ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో పోస్టు బాక్సులు నిండిపోయాయి.



బ్రాంచి పోస్టాఫీసులలో బట్వాడాకు నోచని తపాలా బ్యాగులు

సమ్మె ఉధృతం చేస్తాం



న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సుల మేరకు వేతన సవరణ చేపట్టాలి. ఆ కమిటీ సూచనలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోంది. తపాల ఉద్యోగులు ఎన్నో రకాల ఆర్థిక సమస్యలతో సతమత మవుతున్నారు. ఈ నెల 16 తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ తపాల ఉద్యోగులు నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. గ్రామాల్లో తపాలా సేవలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించాలి.

– డి.రఘుబాబు, గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

వసతిగృహంలో కలెక్టర్ తనిఖీలు



గంగిరెద్దులదిబ్బ బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : నగరంలో గుణదల గంగిరెద్దుల దిబ్బలో ఉన్న బీసీ బాలుర వసతి గృహంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో అందిస్తున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. పరిశుభ్రమైన తాగునీరు ఇస్తున్నారా? డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. మౌలిక వసతులపై ఆరా తీశారు. అనంతరం వంటశాలలో ఆహార పదార్థాలను పరిశీలించారు. అర్బన్ తహసీల్దార్ ఆర్.శివరావు పాల్గొన్నారు.

దేవరపల్లిలో ఇసుక తవ్వకాలకు అనుమతులు రద్దు

విజయవాడ : తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామంలోని పట్టా భూముల్లో మేట వేసిన ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదివారం తెలిపారు. దేవరపల్లిలో 3.50 ఎకరాలలో ఇసక మేటల తవ్వేందుకు ఇచ్చిన అనుమతులను రద్దుచేశామని పేర్కొన్నారు. రెవెన్యూ, జలవనరులు, మైన్స్, వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

జిల్లా ఓపెన్ చెస్ టోర్నీ విజేత హరీష్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆకుల కిరణ్‌కుమార్

విజయవాడ స్పోర్ట్స్ : బెజవాడ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సత్యనారాయణపురం అమలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీలో ఎన్.హరీష్ విజేతగా నిలిచాడు. తరువాతి స్థానాలను వి.అభిరామ్, టి.గ్రీష్మిత, ఎం.బి.ఎస్.శరత్ దక్కించుకున్నారు. పోటీల అనంతరం ఆస్టిక్ ఇన్‌ఫ్రా డవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ, మాజీ కార్పొరేటర్ ఆకుల కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. బెజవాడ చెస్ అకాడమీ కార్యదర్శి బచ్చు మురళీకృష్ణ, అధ్యక్షుడు బడే వెంకటేశ్వరరావు, రైల్వే హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శశిధర్, సుబ్రహ్మణ్యం, వి.శ్రీనివాసరావు, ఎస్.కృష్ణచైతన్య పాల్గొన్నారు.

మచిలీపట్నం ఎస్ఐ అశ్వక్‌పై వేటు



కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : మచిలీపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎండి.అశ్వక్‌ను సస్పెండ్ చేస్తూ ఏలూరు రేంజ్ డీఐజీ టి.వి.ఎస్. రామకృష్ణ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది ఆరో నెలలో మచిలీపట్నం పోస్టల్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు తనను ఆర్థికంగా, లైంగికంగా వేధిస్తున్నాడంటూ కంచికచర్లకు చెందిన ఓ మహిళా పోస్టల్ ఉద్యోగి మచిలీపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ కేసు విచారణ చేపట్టిన ఎస్ఐ అశ్వక్, నిందితుడు శ్రీనివాసరావు వద్ద పెద్ద మొత్తంలో లంచం తీసుకుని, కేసు తీవ్రతను తగ్గించడంతోపాటు, అతనికి స్టేషన్ బెయిల్ ఇచ్చి వదిలేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై డీఐజీకి ఫిర్యాదు అందింది. స్పందించిన డీఐజీ విచారణ చేసి నివేదిక ఇవ్వాలని బందరు డీఎస్పీ డి.ఎస్.శ్రావణ్‌కుమార్‌ను ఆదేశించారు. డీఎస్పీ విచారణలో అశ్వక్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు వద్ద లంచం తీసుకున్నట్లు తేలింది. అశ్వక్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలు వాస్తవమని డీఎస్పీ శ్రావణ్‌కుమార్ డీఐజీకి నివేదిక సమర్పించారు. దీంతో ఎస్ఐ అశ్వక్‌ను సస్పెండ్ చేస్తూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. స్టేషన్ ఇన్‌చార్జ్‌గా బందరు ట్రాఫిక్ డీఎస్పీ ఎస్‌కె.హుస్సేన్‌కు అప్పగించినట్లు ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి తెలిపారు.

ఏపీ సెల్ఫ్ ఇండిపెండెంట్ యాక్ట్‌ను రద్దు చేయాలి

ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సుబ్బారావు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్) : సెల్ఫ్ ఇండిపెండెంట్ ఎడ్యుకేషన్ యాక్ట్–2017ను తక్షణమే రద్దు చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేసేందుకు ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తోందని దుయ్యబట్టారు. క్లస్టరైజేషన్, రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహలను మూసివేస్తోందన్నారు. ఈ తరుణంలో సెల్ఫ్ ఇండిపెండెంట్ ఎడ్యుకేషన్ యాక్ట్ అమల్లోకి వస్తే విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రైవేటు, కార్పొరేట్ల పెత్తనం పెరుగుతుందన్నారు. యాక్ట్‌ను రద్దు చేయనిపక్షంలో అన్ని సంఘాలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రాజేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, సహాయ కార్యదర్శి ఆవుల గోపీనాథ్, అఖిల్, శ్రీను, అరుణ్, ఝాన్సీరాణి, మల్లేష్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టికెట్‌లేని రైల్వే ప్రయాణికులకు రూ.3.87 లక్షల జరిమానా

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమం) : అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ (ఏసీఎం2) జె.వి.ఆర్.కె.రాజశేఖర్ పర్యవేక్షణలో సీటీఐ (జనరల్) కె.వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ స్టేషన్‌లు, పలురైళ్లలో ప్రత్యేక తనిఖీలు జరిగాయి. టికెట్ లేని ప్రయాణికుల నుంచి రూ.3,87,690 జరిమానా వసూలు చేశారు. ప్రత్యేక తనిఖీల్లో 947 కేసులు నమోదయ్యాయని రైల్వే అధికారులు తెలిపారు. తనిఖీల్లో పలువురు కమర్షియల్ అధికారులు, ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్లాన్ అప్రూవల్‌లో లోపాలు సరిదిద్దాలి

- ఎనెగ్జర్ 3 విధానాన్ని ఉపసంహరించుకోవాలి
- ది లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ డిమాండ్

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : రాష్ట్రంలో అమలవుతున్న ఆన్‌లైన్ ప్లాన్ అప్రూవల్ విధానంలో తలెత్తుతున్న లోపాలను సరిదిద్దాలని ది లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్) డిమాండ్ చేసింది. ముఖ్యంగా అక్రమ నిర్మాణాలకు ఇంజినీర్లను బాధ్యులుగా చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మహాత్మాగాంధీరోడ్డులోని మిడ్‌సిటీ హోటల్‌లో ఆదివారం జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు డి.నాగశ్రీనివాస్ మాట్లాడుతూ జీవో నంబరు 119లో పొందుపర్చిన ఎనెగ్జర్–3 విధానం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్‌డ్ ఇంజినీర్లు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు జరుగుతున్న అక్రమ కట్టడాలను నిరోధించే అధికారం మున్సిపల్ యంత్రాంగానికే ఉందని, అయితే ఇంజినీర్లని బాధ్యులుగా పరిగణించడం సరికాదని పేర్కొన్నారు. అక్రమ కట్టడాల విధానాన్ని ఇంజినీర్లు ఎవరూ ప్రోత్సహించరని పేర్కొన్నారు.

లోపభూయిష్టంగా ఆన్‌లైన్ విధానం

ఆన్‌లైన్ విధానాన్ని రూపొందించిన సంస్థ లోపభూయిష్టంగా తయారు చేసినట్లు నాగశ్రీనివాస్ ఆరోపించారు. ఆన్‌లైన్ విధానం అమల్లోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశాన్ని సంస్థ నిర్వీర్యం చేస్తోందన్నారు. ఈ విధానానికి టౌన్‌ప్లానింగ్ అధికారులు సైతం సహకరించడం లేదన్నారు. మరోవైపు వృత్తినే దైవంగా, స్వయం ఉపాధిగా ఎంచుకున్న ఇంజినీర్లు ప్రభుత్వం నుంచి ఎన్నో రకాల అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తక్షణమే ఎనెగ్జర్ 3 విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకున్న అనుభవజ్ఞులైన సర్వేయర్లు తమ జీవనోపాధిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ చైర్మన్ బి.శంకర్, కార్యదర్శి పి.బి.మదన్‌గోపాల్, కోశాధికారి వి.లలితారాం, విజయవాడ శాఖ ప్రెసిడెంట్ వి.రామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద ఆదివారం నిర్వహించలేం

పంచాయతీ కార్యదర్శుల తీర్మానం



మాట్లాడుతున్న జిల్లా సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు

విజయవాడ రూరల్ (మైలవరం) : ఆనంద ఆదివారం కార్యక్రమాలను నిర్వహించలేమని గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం తీర్మానం చేసింది. జిల్లా గ్రామ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ సమావేశం విజయవాడ డివిజన్ సంఘ అధ్యక్షుడు జి.బి.శ్రీనివాసరావు అధ్యక్షతన విజయవాడ రూరల్ మండలపరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఎక్కువ మంది కార్యదర్శులు ఆనంద ఆదివారం నిర్వహించడం భారంగా మారిందని, సెలవురోజు కూడా విధులు నిర్వహిస్తూ తమ కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వహణకు దాతలు ముందుకు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తప్పడంలేదని వివరించారు. ఈ విషయంలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం ఇవ్వాలని పేర్కొంటూ సమావేశంలో తీర్మానం చేశారు. గ్రేడ్–3 కార్యదర్శులకు సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు, సర్వీసు రెగ్యులరైజేషన్‌లో తాత్సారంపై సమావేశం చర్చించింది. కార్యదర్శులపై ఉద్దేశపూర్వకంగా ఎంపీడీఓలు కక్షసాధింపులకు పాల్పడుతున్నారని, వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని సమావేశం నిర్ణయించింది. సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి.ఎస్.ఆర్.ఆంజనేయులు, గౌరవాధ్యక్షుడు ఎం.వై.దాస్, అసోసియేషన్ మహిళా ప్రతినిధులు మైథిలి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
   1) చేపలు 2) ఉభయచరాలు
   3) సరీసృపాలు 4) క్షీరదాలు
2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
   1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
   3) గోదురుకప్ప, కుందేలు
   4) కుందేలు, పావురం
3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
   1) తొండలు 2) సర్పాలు
   3) కప్పలు 4) డిప్నాయ్
4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
   1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
   3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.
5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
   1) స్వరపేటిక 2) గ్రసని
   3) కంఠబిలం 4) ఉపజిహ్వ
6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
   1) జీర్ణాశయం 2) పేగు
   3) పురీషనాళం 4) ఆస్య కుహరం
7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
   1) డి 2) ఎ 3) ఇ 4) కె
8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
   1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
   3) విటమిన్లు 4) లిపిడ్లు
9. కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
   బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
   సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
   1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
   3) సి మాత్రమే సరైంది
   4) ఎ, బి, సిలు సరైనవే
10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
    1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
    3) వృక్క ధమని 4) మహా ధమని
11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
    1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
    3) ఐరిస్ 4) దృఢస్తరం
12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
    1) హృదయ స్పందన 2) రక్తపీడనం
    3) 1, 2 4) ఏదీ కాదు
13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
    1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
    3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు
14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
    1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
    2) ఇన్సులిన్, గ్లూకగాన్
    3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
    4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్
15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
    1) స్ప్రిర్నా 2) అంబ్లిస్టోమా
    3) కంగారు 4) డ్రాకో
16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
    1) నలుపు రంగు 2) పడగ
    3) రాళ్లల్లో నివసించడం వల్ల
    4) పడగ, మూడో అదిఓష్ట పొలుసు
17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
    1) విలుప్త సరీసృపం 2) పక్షి
    3) మంచినీటి చేప 4) క్షీరదం
18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
    1) కోతి 2) ఆవు
    3) తిమింగలం 4) పంది
19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
    1) నునుపు కండరాలు
    2) రేఖిత కండరాలు
    3) హృదయ కండరాలు 4) ఏదీకాదు
20. జతపరచండి.

a) కుంతకాలు		i) 4
b) రదనికలు		ii) 8
c) అగ్ర చర్వణకాలు		iii) 8
d) చర్వణకాలు		iv) 10
		v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.

a) పుర్రె ఎముకలు	i) 18
b) కపాల ఎముకలు	ii) 22
c) పక్కటెముకలు	iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు	iv) 30
	v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
    1) లిగమెంట్, టిండాన్స్
    2) టిండాన్స్, లిగమెంట్
    3) కీలు, సహనోవియల్ ద్రవం
    4) శోషరసం, నరాలు
23. కింది వాటిలో సరికాని జత ఏది?
    ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
    బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
    సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
    1) ఎ, బి
    2) ఎ, సి 3) సి మాత్రమే
    4) ఎ, బి, సి
24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
    1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
    3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ
25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

    1) a-ii, b-iv, c-iii, d-i
    2) a-i, b-ii, c-iii, d-v
    3) a-iii, b-ii, c-i, d-iv
    4) a-v, b-iv, c-iii, d-ii
26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
    1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
    2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
    3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
    4) యూరికామ్లం.. యూరియాగా మారడం
27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
    1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
    3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
    4) అతుకుల కాళ్లు
29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
    1) పెడిక్యులస్ 2) దోమ
    3) టిక్ 4) మైట్స్
30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
    1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
    2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
    3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
    4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ
31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
    1) సింక్టాడ 2) నియోఫిలైన
    3) నాటిలస్ 4) జాంకస్
32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
    1) పొరిఫెరా 2) మలస్కా
    3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా
33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
    1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
    3) జలగ 4) పైలా
34. కింది వాటిలో సరికాని జత ఏది?
    ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
    బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
    సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
    1) ఎ, బి 2) ఎ, సి
    3) సి మాత్రమే 4) ఎ, బి, సి
35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
    1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
    2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
    3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
    4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు
36. కింది వాటిలో సరైంది ఏది?
    ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
    బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
    సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
    1) ఎ, బి 2) ఎ, సి
    3) ఎ, బి, సి 4) బి మాత్రమే
37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
    1) స్వేద గ్రంథులు
    2) సెబేషియస్ గ్రంథులు
    3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు
38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
    1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
    3) పిండం 4) అండం
39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
    1) అగార్ – అగార్ 2) జిగురు
    3) రెసిన్ 4) పిండి పదార్థం
40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
    1) దారునాళం
    2) చాలనీ నాళ మూలకాలు
    3) దృఢ కణాలు 4) దవ్వరేఖ
41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
    1) ప్రజాతి 2) జాతి
    3) కుటుంబం 4) రాజ్యం
42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
    1) ఫలం 2) పుష్ప విన్యాసం
    3) మొగ్గ 4) పుష్పం
43. కింది వాటిలో సరికానిది?
    1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
    2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
    3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
    4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియెసి కుటుంబానికి చెందినవి
44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
    1) మధ్య ఫలకవచం
    2) అంతర ఫలకవచం
    3) బాహ్య ఫలకవచం 4) విత్తనం
45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
    1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
    3) కేంద్రక రసం 4) కణరసం
46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
    1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
    3) రిక్తిక 4) కేంద్రకం
47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
    1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
    3) జైగోటీన్ 4) పాకిటీన్
48. జతపరచండి.
    జాబితా – I.
    i) వృక్ష రాజ్య ఉభయచరాలు
    ii) బొటానికల్ స్నేక్స్
    iii) ఫానిరోగామ్స్
    iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
    జాబితా – II
    a) వివృత బీజాలు
    b) బ్రయోఫైటా మొక్కలు
    c) టెరిడోఫైటా మొక్కలు
    d) పుష్పించని మొక్కలు
    e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
    1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
    2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
    3) సూడోమోనాస్ పుటిడా
    4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్
50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
    1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
    3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?
1) A Pari White
2) P Chinna Blue
3) R Viru Violet
4) O Fani Yellow
5) D Tillu Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):

Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):

19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,

21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?

22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

ప్రతి కవీ ప్రతిపక్షంగానే వ్యవహరించాలి

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శివశంకర్



ఊదా రంగు కలలు గ్రంథాన్ని ఆవిష్కరించిన డాక్టర్ పాపినేని శివశంకర్, రంగారావు తదితరులు

పాత గుంటూరు: దేశంలో ప్రతి కవీ ప్రతిపక్షంగానే వ్యవహరించాలని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్.పాపినేని శివశంకర్ అన్నారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌వో కార్యాలయంలో ఆదివారం అమరావతి సాహితీమిత్రులు నిర్వహణలో విజయచంద్ర కవిత్వం ఊదా రంగు కలలు గ్రంథావిష్కరణ కార్యక్రమం జరిగింది. సభకు అరసం జిల్లా జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించగా డాక్టర్.పాపినేని శివశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కవులే నిజాయితీగా ఉండి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూ నిజమైన నిర్మాణాత్మక ప్రతిపక్షం పాత్ర పోషించాలని అభిలాషించారు. కలాన్ని మించిన ఆయుధం లేదన్నారు. కవిత్వంలో ప్రేమ, కరుణతోపాటు ఆగ్రహం కూడా అవసరమని గుర్తు చేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజం సంక్లిష్టంగా ఉంటుందనడం సరికాదన్నారు. సరళంగా భావాయుక్తంగా సమాజాన్ని ముందుకు నడిపించే దిశగా విజయచంద్ర కవిత్వం రాశారని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్.నూతక్కి సతీష్, డాక్టర్ ఎం.బి.డి.శ్యామలా ప్రేమ, సంస్థ సంస్థాపకులు డాక్టర్.రావి రంగారావు, ఎ.వి.కె.సుజాత, రావెల సాంబశివరావు, బి.ధర్మారెడ్డి, కందిమళ్ల శివప్రసాద్, కనగాల జయకుమార్, డాక్టర్ టి.సేవాకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు బాజీ ఎంపిక



వినుకొండ: అండర్ –14 రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టులో గుడ్‌షపర్డ్ స్కూల్ విద్యార్థి షేక్ బాజీ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం క్రీడాకారుడు బాజీని ఆదివారం అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17న గుంటూరు సమీపంలోని జొన్నలగడ్డలో నిర్వహించిన జిల్లా జట్టు ఎంపికలో బాజీ అద్భుత ప్రతిభ కనపరచాడని కొనియాడారు. జిల్లా జట్టుకు ఎంపికైన బాజీ ఈ నెల 21 నుంచి రావెళ్లలో పది రోజులపాటు నిర్వహించే క్యాంపులో ప్రత్యేక తర్ఫీదు పొందనున్నట్లు తెలిపారు. జిల్లా జట్టు క్రీడాకారులకు ఇంటర్నేషనల్ రిఫరీ జగదీశ్వర రెడ్డి మెళకువలు నేర్పనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 1–3 వరకు ఒంగోలులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున బాజీ ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు.

మగువకు తెగువ మంత్రం

- ముగిసిన గరల్స్ సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం
- ఆత్మస్థైర్యం పెరిగిందంటున్న విద్యార్థినులు



శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

చిన అవుటపల్లి(గన్నవరం రూరల్): మండలంలోని చిన అవుటపల్లిలో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్‌సెల్ ఆధ్వర్యాన రెండు రోజులపాటు సెల్ఫ్ డిఫెన్స్ ఫర్ గరల్స్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 25కళాశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వారికి స్వీయ రక్షణ చర్యలు సూచించారు. పోలీస్, వాసవ్య మహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు చేసిన ఉపన్యాసాలు విద్యార్థులను ఉత్తేజపరిచాయి. శిక్షణ స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రగతి సాధించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని, చెడు అలవాట్లకు బానిసలైన వారిని విముక్తులను చేసే బాధ్యతను నేటి విద్యార్థులు తీసుకోవాలని వక్తలు సూచించారు.

మహిళా సాధికారతకు రక్షణ అవసరం



పిన్నమనేని సిద్ధార్థలో యూనివర్సిటీ ప్రోగ్రాం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేయటం అభినందనీయం. మహిళా సాధికారతకు ఇలాంటి శిక్షణ ద్వారా రక్షణ కలుగుతుంది. ఈ శిక్షణకు పోలీసులు, ఎన్‌ఎస్‌ఎస్, స్వచ్ఛంద సంస్థలు కలసి రావటం శుభ పరిణామం.

– వరలక్ష్మి, డాక్టర్స్ సుధా అండ్ నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాల విద్యార్థిని

ధైర్యం నింపిన శిక్షణ



ఆత్మ రక్షణ కోసం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ ఎంతో బాగుంది. రెండు రోజుల్లో నిపుణులచే స్వీయ రక్షణ కోసం పాటించాల్సిన మెళకువలు నేర్పించారు. దీంతో ఆత్మ విశ్వాసం పెరిగింది. ధైర్యంతో దాడులను ఎదుర్కొనే స్థైర్యం వచ్చింది. మన రక్షణతోపాటు సాటి వారిని ఆపద నుంచి రక్షించగలం.

– సంజన, మెడికల్ విద్యార్థి, పిన్నమనేని సిద్ధార్థ కళాశాల

అందరూ సమానమేనన్న భావన పెరగాలి



నేటి కాలంలో మహిళలకు ఈ విధమైన శిక్షణలు అవసరం. మగవారి కన్నా మహిళలు తక్కువనే భావన బలంగా ఉంది. వారికంటే ఎక్కువ కాదు, తక్కువ కాదు. సమానమన్న భావాన్ని అందరూ అంగీకరించాలి. ఆ మేరకు ఈ శిక్షణ ఇచ్చారు. తరచూ ఈ విధమైన శిక్షణ, ధైర్యం ఇచ్చే సదస్సులు మహిళలకు అవసరం.

– షరీన్, కేరళ, నెల్లూరు నారాయణ కళాశాల విద్యార్థిని

ఉపన్యాసాలు స్ఫూర్తి నింపాయి



శిక్షణలో దాడులను ఎదుర్కొనే పద్ధతులు తేలికగా నేర్చుకున్నాం. నిపుణులు నేర్పిన విధానం బాగుంది. వాటితోపాటు విద్యార్థినులు, మహిళలు సమాజంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఉపన్యాసకులు వివరించిన తీరు ఉత్తేజ పరిచింది. నేటి మహిళ వెనుకబాటుకు అడ్డంకిగా ఉన్న భయాన్ని పోగొట్టగలిగారు.

– ఎన్.సాహితి, ఏలూరు, సెంట్ జోసఫ్ మెడికల్ కళాశాల విద్యార్థిని

క్రికెట్‌లో సత్తా చాటిన గుంటూరు జట్టు

విజయనగరంపై తొలి ఇన్నింగ్స్‌లో 111 పరుగుల ఆధిక్యం



బ్యాటింగ్ చేస్తున్న గుంటూరు జట్టు

ఒంగోలు: స్థానిక శర్మ కాలేజీలో గుంటూరు–విజయనగరం జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో ఆదివారం గుంటూరు జట్టు ఆధిక్యత చాటింది. తొలి రోజు 2 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ ప్రారంభించిన గుంటూరు జట్టు 79.2 ఓవర్లకు 161 సాధించింది. జట్టు కెప్టెన్ ఎస్.కె. రషీద్ 184 బంతులను ఎదుర్కొని 59 పరుగులు, జి.సాల్మన్‌జాయ్ 24 పరుగులు సాధించారు. విజయనగరం జట్టు బౌలర్ వి.వాసు 27.2 ఓవర్లపాటు బౌలింగ్ చేసి 32 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు కూల్చాడు. టి.దీపుభార్గవ్ 20 ఓవర్లలో 42 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. విజయనగరం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 50 పరుగులకే కుప్పకూలింది. దీంతో గుంటూరు జట్టుకు 111 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విజయనగరం జట్టు 30 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 53 పరుగులు సాధించింది. ఎస్.హరీష్, ఎం.రవికిరణ్‌లు చెరో 12 పరుగులతో క్రీజులో ఉన్నారు. గుంటూరు జట్టులో బి.అక్షయ్‌కుమార్ , పి.హరీష్‌లు చెరో వికెట్ పడగొట్టారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి విజయనగరం జట్టు ఇంకా 58 పరుగులు వెనుకబడి ఉంది.

అనంతపురం జట్టు పరుగుపర్వం

- తొలి ఇన్నింగ్స్‌లో 339 పరుగుల భారీ స్కోర్
- 154 పరుగులు చేసిన యోగానంద రెడ్డి
- మొదటి ఇన్నింగ్స్‌లో 61 పరుగులకే శ్రీకాకుళం ఆలౌట్



154 పరుగులు సాధించిన యోగానంద రెడ్డి



6 వికెట్లు తీసిన శ్రీకాకుళం బౌలర్ విజయ్

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్–16 బాలుర క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం పరుగుల వరద పారింది. వర్షం కారణంగా అంతరాయానికి గురవుతున్న టోర్నమెంట్ ఆదివారం అనంతపురం జట్టు క్రీడాకారులు బ్యాటింగ్ విన్యాసాలతో ఆసక్తిని పెంచింది. ఆంధ్రా పబ్లిక్ స్కూల్‌లోని ఏసీఏ, ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న అండర్–16 క్రికెట్ టోర్నమెంట్‌లో అనంతపురం జట్టు భారీ స్కోరును సాధించింది. నాలుగు వికెట్ల నష్టానికి 43 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో శ్రీకాకుళం జట్టు ఆదివారం బ్యాటింగ్‌ను కొనసాగించి 61 పరుగులకే ఆలౌటైంది. అనంతపురం జట్టులోని వి.గణేష్‌రెడ్డి, బి.వెంకటరమణ చెరో నాలుగు వికెట్లు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు 339 పరుగుల భారీ స్కోర్ చేసి తొలి ఇన్నింగ్స్‌లో 278 పరుగులు ఆధిక్యత సాధించింది. జట్టులోని యోగానంద రెడ్డి 154 పరుగులు, దత్తా రెడ్డి 66 పరుగులు, హరినాథ్ 56 పరుగులు సాధించి భారీ స్కోరు సాధించడంలో కీలకపాత్ర పోషించారు. శ్రీకాకుళం జట్టులోని టి.విజయ్ ఆరు వికెట్లు సాధించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో శ్రీకాకుళం జట్టు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 8 పరుగులు చేసింది. పోటీలను అండర్–16 ఏసీఏ సెలెక్షన్ కమిటీ సభ్యుడు కె.కృష్ణమోహన్, జిల్లా సెలెక్షన్ కమిటీ సభ్యుడు టి.అమర్‌నాథ్, కోచ్ వి.కృష్ణ పర్యవేక్షించారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమొద్దు

- జీవో 64ను వెంటనే రద్దు చేయాలి
- ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు




వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

బాపట్ల టౌన్: అవగాహన లేని జీవోలిచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. జీవో 64 రద్దు చేయాలని కోరుతూ 17 రోజులుగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు తరగతులు బహిష్కరించి కళాశాల ముందు ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విద్యార్థుల సమస్యలపై చర్చించారు. వ్యవసాయ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేసే జీవో 64 రద్దుపై పోరాటం చేస్తానన్నారు. జీవోను ఎందుకు విడుదల చేశారని నిలదీశారు. దీంతో ఐసీఏఆర్ గుర్తింపు కలిగిన కళాశాలల్లో చదివిన విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వ విధానంతో రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐసీఏఆర్ గుర్తింపు లేని కళాశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడంతో భవిష్యత్‌లో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదముందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఐసీఏఆర్ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా నివేదిక అందజేస్తామన్నారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాని పక్షంలో విద్యార్థుల పక్షాన కలిసి పోరాడుతామని హామీ ఇచ్చారు.

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



'తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. బాబు వస్తే జాబు వస్తుంది. ప్రభుత్వ ఉద్యోగమైనా ఇస్తాం, లేకపోతే నిరుద్యోగ భృతి అందచేస్తాం' - అని 2014 ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 60 వేల776 మంది నిరుద్యోగ భృతి కింద దరఖాస్తు చేసుకున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు ఒక్కరికి కూడా నిరుద్యోగ భృతిగానీ, ఉద్యోగంగానీ రాకపోవడం విశేషం.



నిరుద్యోగ భృతి భ్రమేనా ?

- మూడున్నరేళ్లుగా నిరీక్షిస్తున్న యువత
- స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నిరుద్యోగులు 60 వేల పైచిలుకే
- భృతి ఇవ్వకపోతే ఆందోళన చేస్తామంటున్న యువజన సంఘాలు

తాడేపల్లి రూరల్ :

'నిరుద్యోగభృతి ఇస్తాం. ఇందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశాం' అని మూడున్నరేళ్ల తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారు. ఇది ఎప్పటి నుంచి ఇస్తారనే విషయమై ప్రభుత్వం స్పష్టం చేయ లేదు. నిరుగ్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు, మండలిలో పీడీఎఫ్ ఎమ్మెల్సీలు పోరాటం చేశారు. నిరుద్యోగ భృతిపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడ లేదు. ఓ వైపు ఉద్యోగాలు రాక మరో వైపు నిరుద్యోగ భృతి రాక యువత నిరీక్షిస్తున్నారు.

2014 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామనిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాగ్దానం చేశారు. ఆ మాటను నమ్మి నిరుద్యోగ యువత ఓట్లు వేసి టీడీపీకి అధికారం అప్పగించారు. అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు నిరుద్యోగ భృతి పట్ల ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రతిపక్షాలు, విద్యార్థులు, యువజన సంఘాల నుంచి వ్యతిరేకత రావటం, 2019 ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా మళ్లీ నిరుద్యోగ భృతి పల్లవిని అందుకున్నారు. మూడున్నరేళ్ల తరువాత నిరుద్యోగులకు భృతి కల్పిస్తామని సీఎం ఇటీవల ప్రకటించారు. 18 నుంచి 35 సంవత్సరాలలోపు నిరుద్యోగులకు మాత్రమే చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇంటర్‌లోపు విద్యార్థులకు రూ.900, డిగ్రీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులకు రూ.1500, పీజీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులకు రూ.3 వేలు ఇస్తామని వెల్లడించింది. ఇందుకు బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించామని సీఎం చెప్పారు. ఇప్పటి వరకు నిరుద్యోగ భృతికి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలు చేసిన దాఖలాలు లేవు. దీనిపై విద్యార్థి, యువజన సంఘాలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి. నిరుద్యోగభృతి ఎప్పటినుండి చెల్లిస్తారో విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

డిగ్రీ చదివిన వాళ్లకి రూ. 3 వేలు ఇస్తామన్నారు



2014 ఎన్నికల తర్వాత డిగ్రీ చదివిన వాళ్లకి 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతిగా అందచేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఎన్నికలు ముగిసి మూడేళ్లు దాటినా నేటికీ నిరుద్యోగ భృతి మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రభుత్వం యువకులకు ఏది చేస్తానన్నా కూడా ఆచరణలో మాత్రం నోచుకోవడం లేదు.

మామిళ్ల ఊహ, డిగ్రీ

రాజధాని వచ్చినా ఉద్యోగాలేవీ ?



రాజధాని ఈ ప్రాంతంలో వస్తే ఉద్యోగావకాశాలు వస్తాయని మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రగల్భాలు పలికారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. బి.కాం. పూర్తయి రెండు సంవత్సరాలు అవుతున్నా ఉద్యోగావకాశాలు లేక తల్లితండ్రుల మీదే ఆధారపడి జీవించాల్సి వస్తుంది. ఇంటర్వ్యూకి వెళితే రూ. 5 వేలు, రూ. 6 వేలు జీతాలు మినహా చదువుకున్న చదువుకు తగ్గ జీతాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం కూడా ఏమీ పట్టించుకోవడం లేదు.

ఎస్.కె.మీరావలి, డిగ్రీ

నిరుద్యోగ భృతి ఎవరికని ఇస్తారు ?



మూడున్నరేళ్ల తర్వాత నిరుద్యోగ భృతి ఇస్తామంటున్నారు. కానీ ఎవరికి ఇస్తారో, ఏం చదివితే ఇస్తారో, ఎలా దరఖాస్తు చేసుకోవాలో కూడా ఎవరికీ తెలియదు. నిన్నగాక మొన్న నిరుద్యోగ భృతి అందచేస్తామని ప్రకటన చేశారు. అయితే ఎలా దరఖాస్తు చేసుకోవాలో ఏ కార్యాలయంలో అడిగినా ఎవరి దగ్గర నుంచీ సమాధానాలు రావడం లేదు. అసలు ఇస్తారా ఇవ్వరా అని అనుమానంగా ఉంది.

భూపతిరూప, ఇంటర్, సుందరయ్యనగర్

రాఘవయ్య పార్కుకు కొత్త కళ



సందర్శకులతో మాట్లాడుతున్న కమిషనర్ నివాస్

విజయవాడ సెంట్రల్ : స్థానిక బందరు రోడ్డులోని రాఘవయ్య పార్కు కొత్త సొబగులు దిద్దుకుంది. కమిషనర్ జె.నివాస్ పార్కు అభివృద్ధిపై దృష్టి సారించారు. పార్కులోని ఫౌంటెయిన్‌ను ఆధునీకరించడంతోపాటు సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేశారు. విద్యుత్ ధగధగలతో కాంతులీనుతున్న పార్కును ఆదివారం రాత్రి కమిషనర్ సందర్శించారు. సందర్శకులతో ముచ్చటించారు. మరో రెండు సెల్ఫీ పాయింట్లను అందుబాటులోకి తేవాల్సిందిగా పలువురు కోరగా త్వరలోనే ఏర్పాటు చేయాల్సిందిగా ఉద్యానవనశాఖ అధికారుల్ని కమిషనర్ ఆదేశించారు.

గాండ్ల తెలికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

అఖిల గాండ్ల తెలికుల సంఘం డిమాండ్



అభివాదం చేస్తున్న అఖిల గాండ్ల తెలికుల సంఘ సభ్యులు

విజయవాడ(గాంధీనగర్): గాండ్ల తెలికుల కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంఘం కన్వీనర్ గాండ్ల వెంకటసుబ్బయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో అఖిల గాండ్ల తెలికుల సంఘం సమావేశం ఆదివారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గాండ్ల తెలికులను చిన్న చూపు చూస్తోందన్నారు. రాజకీయాల్లో కనీస ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే 40 వేలకుపైగా తమ కులస్తులు ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి తమ సమస్యలు తీసుకెళదామని వెళితే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదన్నారు. బీసీ (బీ)లో ఉన్న గాండ్ల తెలికులను బీసీ (ఏ) లో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ప్రత్యేక వసతి కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు అవసరమైన నూనె సరఫరా చేసే అవకాశం ఇవ్వాలని విన్నవించారు. సమావేశంలో సంఘం సభ్యులు రుద్ద గోపి, జయదేవ్, గార్లదిన్నె రాజబాబు, మంజు , హరికృష్ణ, పారేపల్లి రమేష్, కె సతీష్, తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పునరావాస సంస్థ కార్యాలయం ప్రారంభం



ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, ప్రిసైడింగ్ అధికారి జగన్నాథం

విజయవాడ : నగరంలో స్టేట్ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం భూ సేకరణ పునరావాస సంస్థ కార్యాలయం లాంఛనంగా ప్రారంభించారు. ల్యాండ్ ఎక్విజేషన్ రీహాబిటేషన్ ప్రిసైడింగ్ అధికారిగా రిటైర్డ్ జడ్జి జగన్నాధం నియమితులయ్యారు. కలెక్టర్ బి. లక్ష్మీకాంతం, జగన్నాధంలు కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలను భూ సేకరణ పునరావాస సంస్థ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో భూ సమస్యలను ఇక్కడ చర్చిస్తారని వివరించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అవార్డులు పాస్ చేసిన తరువాత సివిల్ కోర్టుకు అధికారాలుండవని, టైటిల్ డీడీ పరిహారం చెల్లింపుల్లో గాని ఏమైనా సమస్యలు ఎదురైతే భూ సేకరణ పునరావాస సంస్థ ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డవో హరీస్, అర్బన్ తహసీల్దార్ ఆర్. శివరావు పాల్గొన్నారు.

జయహో జానపదం



కళాకారులను సత్కరిస్తున్న వంశీకృష్ణ, దామోదర గణపతిరావు, మాసాబత్తుల శ్రీనివాస్ తదితరులు

విజయవాడ కల్చరల్ : జానపద గాయకుడు దామోదర గణపతిరావు నిర్వహణలో అంతర్జాతీయ జానపద దినోత్సవాన్ని బందరు రోడ్డులోని ఎంబీకే భవన్‌లో ఆదివారం నిర్వహించారు. గణపతిరావు, రామకృష్ణ ప్రసాద్, సతీష్, మోహినీరాం, పద్మశ్రీ,హరి తదితరులు గానం చేశారు. జానపద గాయకులు(విజయవాడ) ఆర్. పిచ్చయ్య, (ఒంగోలు) నూకతోటి శరత్‌బాబు (ఖమ్మం) ఆలవాల కృపానందంలకు నిర్వాహకులు జానపద పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో జ్యోతిష్య శాస్త్రవేత్త కె.వంశీకృష్ణ, కళా పోషకుడు మాసాబత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించాల్సిందే

ఐద్వా మహిళల ధర్నా

విజయవా(భవానీపురం): జనావాసాల మధ్య వైన్ షాపు తొలగించాలని ఆందోళనలు చేస్తున్న తమకు డబ్బులిచ్చి నోరు మూయించామని ప్రచారం చేయడం సరికాదని ఐద్వా మహిళలు అన్నారు. భవానీపురం క్రాంబ్వే రోడ్‌లోని స్వాతి వైన్ షాపు ముందు ఆదివారం ఐద్వా మహిళలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఐద్వా వెస్ట్ కార్యదర్శి జి. పాలవల్లి మాట్లాడుతూ ఒకవైపు తాము ధర్నా చేస్తుంటే మరోవైపు పోలీసులు దగ్గరుండి మద్యం వ్యాపారాన్ని చేయిస్తున్నారని ఆరోపించారు. గతంలో తమపై పోలీసులు పెట్టిన కేసులకు భయపడలేదనిన్నారు. ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు విక్రం లక్ష్మి, పలువురు మహిళలు పాల్గొన్నారు. కాగా ధర్నా చేస్తున్న మహిళలకంటే అక్కడికి వచ్చిన పోలీసుల సంఖ్య రెండు రెట్లు ఉండటం గమనార్హం.

వరిలో ఎరువుల యాజమాన్యం కీలకం

జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులు ఎరువుల యాజమాన్యంలో జాగ్రత్తలు వహించాలి. భూసార పరీక్షను బట్టి సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే పైరుకు అందించాలి. చివరి దుక్కిలో మొత్తం భాస్వరం, నత్రజనిలో 3వ వంతు వేయాలి. భాస్వరం, భాస్వరం కలిసిన ఎరువును పైపాటుగా వేయకూడదు. పైరు నాటిన రోజు నుంచి 40 రోజుల వరకు పొలంలో కలుపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పైరు నాటిన 3 నుంచి 5 రోజుల వ్యవధిలో ఎకరానికి బ్యూటాక్లోర్ 1.25 లీటర్లు లేదా ప్రిటిలాక్లోర్ 0.50లీటర్లు లేదా ఆక్సాడయార్జిల్ 85 గ్రాములు 20 కిలోల పొడి ఇసుకతో కలిసి పలుచగా నీరు ఉంచి చల్లాలి.



జొన్న



- జొన్న పంటలో కలుపు మొక్కల ఉధృతి ఎక్కువగా ఉంటే కలుపును తీయించాలి.
- పంట విత్తిన 30 రోజుల తర్వాత ఎకరాకు 12 కిలోల -నత్రజనినిచ్చు ఎరువును పైపాటుగా వేయాలి.
- జొన్న పైరులో 30 రోజుల తర్వాత నుంచి పంట కోసే

మొక్కజొన్న

- మొక్కజొన్నలో 30-35 రోజుల దశ వరకు కాండం తొలిచే పురుగు సమస్య ఉంటుంది.
- కాండం తొలిచే పురుగు నివారణకు విత్తనం మొలకెత్తిన 10 నుంచి 12 రోజులకు ఎకరానికి మోనోక్రోటోఫాస్ 36 శాతం 320 మిల్లీలీటర్లు లేక కోరాంట్రనిప్రోల్ 18.5 శాతం 60 మిల్లీలీటర్లు పిచికారీ చేయాలి.
- పైరు 25 నుంచి 30 రోజుల దశలో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరాకు 3 కిలోలు మొక్కల సుడులలో వేయాలి.

ఈ వారం వ్యవసాయ సూచనలు

వరకు కాండం తొలుచు పురుగు ఎక్కువగా ఆశిస్తుంది. *దీని నివారణకు విత్తిన 35-40 రోజులలోపు 4 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను కొండపు సుడుల్లో వేయాలి.*

ప్రొద్దుతిరుగుడు



- జూన్ రెండో పక్షం నుంచి జూలై రెండో పక్షం వరకు విత్తిన పంట ప్రస్తుతం 20-50 రోజుల దశలో ఉంటుంది.
- విత్తిన 20-25 రోజులప్పుడు గొర్రుతో అంతరకృషి చేసి కలుపును నివారించవచ్చు.
- పంట వయసు 30 రోజులప్పుడు నత్రజనిని యూరియా రూపంలో ఎకరానికి 13 కిలోల చొప్పున పైపాటుగా వేసుకోవాలి.
- పైరు 50 రోజుల వయసున్నప్పుడు మూడో దఫా ఎకరానికి 13 కిలోల యూరియా వేయాలి.

మినుము/పెసర



వర్షాలు అధికంగా పడినా లేదా నీటి తడి పెట్టేటప్పుడు ఎక్కువగా నీరునిలిచినా ఇనుపధాతు లోపం రావడానికి అవకాశం ఉంది.

- ఇనుపధాతులోపం వచ్చిన మొక్కల ఆకులు లేత పసుపు రంగులో లేక తెలుపు రంగులోకి మారతాయి. ఒక్కొక్కసారి ఆకులపై తుప్పు మరకలు కూడా గమనించవచ్చు. ఇనుపధాతు లోపం గమనించిన వెంటనే 10 లీటర్ల నీటికి 50 గ్రాముల అన్నభేది + 5 గ్రాముల నిమ్మ ఉప్పు + 150 గ్రాముల యూరియా కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

పత్తి



తొలి రోజులలో పంటను ఆశించే రసంపీల్చు పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1:4 (ఒక భాగం మందు నాలుగు భాగాలు నీళ్లు) నిష్పత్తిలో విత్తిన 30, 45 రోజులకు కాండం మీద మందుపూత పద్ధతి పాటించాలి.

చెరకు



- వర్షాకాలం పంట పొలంలో అధిక నత్రజని వాడకం, మురుగునీరు నిలబడిపోవడం వల్ల చెరకును పొలుసు పురుగు, దూదేకుల పురుగు, పిండినల్లి, తెల్లఈగ ఆశిస్తాయి. ఈ పురుగుల ఉధృతిని గమనించి, ముదురు ఆకులను రెలచి పంట మొత్తం తడిచే విధంగా లీటరు నీటికి 'మలాథియాన్' 3 మిల్లీలీటర్లు లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లేదా డైమిథోయేట్ 2.0 మిల్లీలీటర్ల మందు కలిపి పిచికారీ చేయాలి.

మరిన్ని వివరాలకు దగ్గరలోని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ లేదా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ను సంప్రదించగలరు. రైతులు మరిన్ని సలహాల కోసం ఈ ఉచిత ఫోన్ కాల్‌కు కూడా కాల్ చేయవచ్చు 1800 425 0430

డా. కె. రాజారెడ్డి, విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు - 522509

పరిహారం ఇవ్వకుండా పనులు చేపడ్తారా?

ఒంగోలు – కత్తిపూడి రోడ్డు పనులను అడ్డుకున్న రైతులు

మచిలీపట్నం సబర్బన్ : 'రోడ్డు పనులకు సేకరించిన భూమికి రెట్టింపు పరిహారం ఇస్తామని ఆరు నెలల క్రితం ప్రకటించారు. ఇప్పటి వరకు నయా పైసా ఇచ్చిన పాపాన పోలేదు. పైగా ఇప్పుడొచ్చి రోడ్డు పనులకు భూములు చదును చేస్తారా? ఇదెక్కడి న్యాయం? ఈ పనులకు మేం ఒప్పుకోం' అంటూ రైతులు అధికారులను నిలదీశారు. జేసీబీతో భూములు చదును చేసేందుకు వెళ్లిన అధికారులను అడ్డుకుని నిరసన తెలిపిన ఘటన బందరు మండలం అరిసేపల్లి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. 216 జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఒంగోలు నుంచి కత్తిపూడి వరకు రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మార్గంలో రైతుల పట్టా భూములు ఉండటంతో వారికి పరిహారం ఇచ్చి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని భావించారు. ఈ నేపథ్యంలో బందరు మండలంలోని రుద్రవరం మచిలీపట్నం, ఎస్‌ఎన్‌గొల్లపాలెం, సుల్తాన్ నగరం, అరిసేపల్లి, ఉసేన్‌పాలెం గ్రామాలోని 200 మంది రైతుల నుంచి 78 ఎకరాలను ఆరు నెలల క్రితం సేకరించారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఎకరం రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షలు పలుకుతోంది. భూముల సేకరణ సమయంలో రైతులు ఇదే అంశాన్ని అధికారుల వద్ద ప్రస్తావించగా.. భూముల విలువకు రెట్టింపు ధర చెల్లిస్తామని హామీ ఇచ్చి భూములు సేకరించారు. సేకరించి ఆరు నెలలు గడుస్తున్నా అటు రోడ్డు పనులు, ఇటు పరిహారం పంపిణీ ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదు. దీంతో రైతులు ఆ భూముల్లో వరినాట్లు వేశారు. ప్రస్తుతం అధికారులు వచ్చి వరి నాట్లను జేసీబీతో తొలగిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. దీంతో అధికారులు, రైతుల మధ్య వాగ్వివాదం జరిగింది. గతంలో కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు రైతులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. ప్రస్తుతం అదే సమస్య తలెత్తడంతో ఏం చేయాలో దిక్కుతోచక అధికారులు మిన్నకుండిపోయారు.



వరినాట్లు తొలగిస్తున్న జేసీబీ

బేస్‌బాల్ విజేత జిల్లా బాలుర జట్టు

రన్నరప్‌గా బాలికల జట్టు



ట్రోఫీ అందుకుంటున్న బాలుర జట్టు

విజయవాడ స్పోర్ట్స్ : వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగులో ఈ నెల 18 నుంచి 20వ జరిగిన ఆంధ్రప్రదేశ్ 2వ అంతర్ జిల్లా సబ్‌జూనియర్ బేస్‌బాల్ చాంపియన్‌షిప్‌లో జిల్లా బాలుర జట్టు చాంపియన్‌గా నిలిచింది. బాలికల జట్టు రన్నరప్ స్థానాన్ని పొందింది. పోటీల అనంతరం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా డీఎస్‌డీఓ ఎంఎన్ ఉమాశంకర్ పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు. రాష్ట్ర బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.వి.సత్యప్రసాద్, ఉపాధ్యక్షుడు డి.సజ్జనరావు, కోశాధికారి ఎస్.సాంబశివరావు, కార్యనిర్వాహక కార్యదర్శి దారం నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణం గ్రావెల్ తవ్వకం నిలపండి

- మైనింగ్ శాఖకు తహసీల్దార్ ఆదేశం
- పర్యావరణ పరిరక్షణే ప్రధానం
- 'సాక్షి' కథనానికి స్పందన

సాక్షి ఎఫెక్ట్..



తవ్వకాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీరామకృష్ణ

నందిగామ : పట్టణ శివారుల్లోని సమైక్యత శిఖరం (పల్లగిరి కొండ)వద్ద జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలను తక్షణమే నిలిపి వేయాలని తహసీల్దార్ శ్రీరామకృష్ణ ఆదేశించారు. 'కొండల కన్నీటి ధార' శీర్షికన 'సాక్షి'లో ఆదివారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఉదయమే ఆయన కొండ ప్రాంతాన్ని పరిశీలించారు. విచక్షణ రహితంగా తవ్వకాలు సాగిన తీరును గుర్తించారు. అనంతరం 'సాక్షి'తో మాట్లాడుతూ అక్రమ తవ్వకాలు జరిగిన మాట వాస్తవమేనన్నారు. కేటాయించిన సర్వే నంబర్లకు బదులు వేరే ప్రాంతాల్లో గ్రావెల్ కోసం తవ్వకాలు జరిగినట్లు తన పరిశీలనలో వెల్లడైందన్నారు. వెంటనే మైనింగ్ శాఖ డీఈ వై.సత్తిబాబుతో ఫోన్‌లో మాట్లాడి తవ్వకాలు నిలిపి వేయాలని సూచించినట్లు చెప్పారు. అనుమతించిన సర్వే నంబరులో కాకుండా వేరే చోట తవ్వకాలు సాగిస్తుంటే ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించామన్నారు. ఇకపై ఎటువంటి అనుమతులు మంజూరు చేయవద్దని ఆదేశించామన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయమని, ఇందుకు భిన్నంగా ఎవరు ఎటువంటి చర్యలకు పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు.

ప్రేమించాలంటూ బాలికకు వేధింపులు

మధురానగర్ (విజయవాడ సెంట్రల్) : తాను రోజూ పనికి వెళ్లొచ్చేటప్పుడు ఓ యువకుడు వెంటపడి ప్రేమించాలంటూ వేధిస్తున్నాడని 16 ఏళ్ల బాలిక సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేటకు చెందిన కట్టా బాబ్జి అదే ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల బాలికను ప్రేమిస్తున్నానంటూ వెంటపడి వేధిస్తున్నాడు. ఈ వేధింపులకు తాళలేని ఆ బాలిక పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కృష్ణాజిల్లా | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

ఆనందం చిందేసింది

పటమటలో హుషారుగా హ్యాపీ సండే


ఆట పాటలతో చిందేస్తున్న యువత


ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు, మహిళ, చిన్నారులు

ఉత్సాహం ఉప్పొంగింది. వయసును మరిపించింది. ఆనందంతో చిందులేయించింది. చిన్నా, పెద్దా... అందరూ ఆడిపాడేలా చేసింది. పటమట పంటకాలువ రోడ్డులోని హైస్కూలులో తొలిసారిగా నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమం ఆద్యంతం జోరుగా.. హుషారుగా సాగింది. సుమారు రెండు గంటలపాటు సాగిన ఈ కార్యక్రమం పటమట ప్రాంతంలో కొత్త ఉత్సాహం నింపింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్, మేయర్ కోనేరు శ్రీధర్ వాలీబాల్ ఆడారు. విద్యార్థినులు, మహిళలు ఆటపాటలతో అలరించారు. ఓ చిన్నారి తన రింగ్ డాన్స్‌తో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. వన్‌టౌన్ మద్ది సుబ్బారావు స్కూల్ విద్యార్థులు, డీప్ ట్రస్ట్ నిర్వాహకులు, వివిధ కళాశాలల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు. హ్యాపీ సండేలో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, కమిషనర్ జె.నివాస్, మేయర్ కోనేరు శ్రీధర్ సర్టిఫికెట్లను అందించారు. ఒత్తిడిని జయించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని కలెక్టర్ లక్ష్మీకాంతం చెప్పారు. కమిషనర్ నివాస్ మాట్లాడుతూ నగర వాసులకు హ్యాపీ సండేను మరింత చేరువ చేసేందుకే పమటమలో నిర్వహించామని వివరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు వినాయకచవితి సందర్భంగా మట్టి విగ్రహాలనే వినియోగించాలంటూ మార్గం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రూపొందించిన ప్రతిమలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించి, అవగాహన కల్పించారు.

– విజయవాడ సెంట్రల్




■ సృష్టికర్త ఒక అమ్మ...

ఆమె నవమాసాలు మోసి, రక్తమాంసాలు పంచి ఓ బిడ్డకు జన్మనిచ్చారు. ఆ బిడ్డ ఆలనాపాలన చూసుకుంటూనే... మరోవైపు పార్వతీ తనయుడిని తన చేతులతో అందంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రేమను రంగరించి రంగులతో ముస్తాబు చేస్తున్నారు. ఆ విఘ్ననాథుడిని నీడలోనే తన బిడ్డను నిద్రపుచ్చుతున్నారు. నిర్విఘ్నంగా తన పని పూర్తి చేస్తున్నారు. ఎనికేపాడు సమీపంలో ఆదివారం కనిపించిన చిత్రమిది.

– ఫొటో : కందుల చక్రపాణి, సాక్షి, విజయవాడ

హార్స్ రైడింగ్‌లో రాంసుందర్‌కు రజతం


తోటకూర రాంసుందర్

తెలంగాణ ఈక్వేస్ట్రియన్ అసోసియేషన్ ఆధ్వర్యాన హైదరాబాద్‌లో శనివారం జరిగిన హార్స్ (గుర్రాలు) జంపింగ్ షో పోటీల్లో పోరంకికి చెందిన రైడర్ తోటకూర రాంసుందర్ రజత పతకం కైవసం చేసుకున్నాడు. రాంసుందర్ ఈ పోటీల్లో జూనియర్ విభాగంలో పాల్గొన్నాడు. ఇంటర్మీడియెట్ చదువుతూ, ఎన్‌సీసీ క్యాడెట్‌గా కొనసాగుతున్న రాంసుందర్ ఐదవ తరగతి నుంచే గుర్రపు స్వారీపై మక్కువ పెంచుకున్నాడు. అతను తిరుపతి, చెన్నైలో శిక్షణ పొందినట్లు రాంసుందర్ తండ్రి సూర్య నారాయణ ఆదివారం తెలిపారు.

– విజయవాడ స్పోర్ట్స్

కృష్ణాజిల్లా | సోమవారం | ఆగస్టు | 21 | 2017

సాక్షి

WONDER KID

వారెవ్వా.. హాసిని



మూడంకెల సంఖ్యల్లో 150 వరకూ వర్గాలు, వివిధ సంఖ్యలకు వర్గమూలాలు, మ్యాజిక్ స్క్వేర్స్ నింపడం, రసాయన శాస్త్రంలోని మూలకాల పేర్లు- కాన్ఫిగరేషన్, పుట్టిన సంవత్సరం-నెల-తేదీ ఆధారంగా వారం చెబుతూ అసమాన ప్రతిభ కనబరుస్తోంది హాసిని. సీతారామపురానికి చెందిన ఏడేళ్ల చిన్నారి మున్నంగి హాసిని గణితం, రసాయనశాస్త్రం, జనరల్ నాలెడ్జిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం హాసిని గణిత ప్రదర్శన నిర్వహించారు. దేశాలు, రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లను తడముకోకుండా చెప్పింది. ఈ ప్రదర్శనకు హాజరైన జాయింట్ పోలీస్ కమిషనర్ రమణకుమార్ చిన్నారి ప్రతిభను పరీక్షించారు. ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆమె జ్ఞాపకశక్తిని ప్రశంసించి దుశ్శాలువాతో సత్కరించారు. నాలుగు సింహాల స్తూపాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో తరగతి చదువుతున్న హాసిని క్లిష్టమైన గణిత ప్రక్రియలు చేయడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉమాశంకర్ కుమార్తె హాసిని ప్రతిభావంతురాలు కావడం గర్వకారణమన్నారు. ఏసీపీ కంచి శ్రీనివాసరావు, సీఐలు పవన్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు. – గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్)



జాయింట్ కమిషనర్ రమణకుమార్ సమక్షంలో ప్రతిభ కనబరుస్తున్న హాసిని

లహరి గుడివాడ.. తెలుగు రంగస్థలంపై కొత్త వెలుగు. కళలంటేనే ఆమడదూరం పరిగెడుతున్న యువతకు ఆదర్శంగా నిలుస్తూ.. ఒకే పరిషత్ పోటీల్లో మూడు, నాలుగు ప్రదర్శనలు, ఒకేరోజు వేర్వేరుచోట్ల రెండేసి నాటికల్లో నటిస్తూ బిజీగా ఉన్న ఆర్టిస్టు. మెకానికల్ ఇంజినీరింగ్ చేసినా, ఉద్యోగం కోసం పర్యాటకంలో పీజీ చదివినా జీవితం యాంత్రికంగా ఉండాలనుకోలేదు. సహజసిద్ధమైన సృజనను మెరుగుపరుచుకుని బుల్లితెరపై రాణించారు. అక్కడే స్థిరపడదలచుకోలేదు. రంగస్థలంపై అరంగేట్రం చేసి, నాటకకళకు అంతకిమయ్యారు. ఇటీవల తెనాలిలో అవయవదానంపై ప్రదర్శించిన 'గుప్పెడంత గుండెలో'లో నటించిన లహరి, 'సాక్షి'తో మాట్లాడారు. ఆవిశేషాలు ఆమె మాటల్లోనే.. – తెనాలి



'రంగస్థలం'కు నవీనకాంతి

లహరి గుడివాడ

INTERVIEW

సృజనపై అభిరుచితోనే అరంగేట్రం

మాది గుంటూరు. నాన్న శ్రీనివాసరావు వ్యాపారి. అమ్మ మాధవీలత ఎయిడెడ్ కాలేజీలో హిందీ అధ్యాపకురాలు. 2010లో బీటెక్ పూర్తిచేశాక, టూరిజంలో పీజీ చేశాను. కొద్దికాలమే ఉద్యోగం చేసినా మనసుకు సరిపడలేదు. అప్పుడే వివాహమైంది. మావారు రమేష్ ఫొటోగ్రాఫర్. ఒకసారి జెమినీలో 'దామిని' సీరియల్ షూటింగ్ గుంటూరులో ఆరంభించారు. ఆడిషన్‌కు వెళ్లిన నేను అనుకోకుండా అందులో విలన్ క్యారెక్టర్‌కు ఎంపికయ్యాను. 90 ఎపిసోడ్ల సీరియల్‌లో 70 నటించాను. అప్పుడే నాటక దర్శకుడు నాయుడు గోపి, సీనియర్ నటి లక్ష్మి పరిచయమయ్యారు. ఆ క్రమంలో నా అడుగులు రంగస్థలంకేసి నడిచాయి.

కళలపై ఆసక్తి తోడ్పడింది

చదువుకునేప్పుడే మైమ్, మోనో యాక్షన్‌లో ప్రవేశముంది. కొన్ని థీమ్స్ నేనే అనుకుని చేస్తుండేదాన్ని. టీవీ షోలలోనూ పాల్గొన్నాను. 2009లో ఇంజినీరింగ్‌లో ఉండగా జాతీయస్థాయిలో మైమ్, జానపద నృత్యంలో గెలిచా.



'పాదుకాపట్టాభిషేకం'లో సీతగా..

నాయుడు గోపి, సాంబ శివరావు, రవీంద్ర రెడ్డి, గోపరాజు విజయ్, సత్యనారాయణ వంటి ప్రముఖుల నాటక సమాజాల ఆదరణ లభించింది. వరికూటి శివప్రసాద్, షఫీ దగ్గర హాస్యం, సుబ్బరాజు నుంచి పౌరాణికం నేర్చుకున్నాను.

నాటకరంగమే జీవితమైంది

అవకాశాలు వెంటనే రావడంతో నాటకరంగమే జీవితమైంది. నాలుగేళ్లుగా అనేక సాంఘిక, పౌరాణిక నాటిక/నాటకాల్లో నటించాను. రెండు నిశ్శబ్దాల మధ్య, పల్లవి-అనుపల్లవి, బ్రతకనివ్వండి, బృందావనం, అంతా మనమంచికే, గుప్పెడంత గుండెలో వంటి సాంఘికాలు, పాదుకా పట్టాభిషేకం, కవయిత్రి మొల్ల, సౌదామిని, రోషనార, మనోరంజితం, పల్నాటియుద్ధం వంటి పౌరాణిక నాటకాల్లో నటిస్తున్నా. సీత, మాంచాల పాత్రలకు మంచి పేరొచ్చింది. సాంఘిక నాటకాల్లో కామెడీ పాత్రల్లో రాణిస్తూ వచ్చిన నేను, ఇప్పుడు సీరియస్ పాత్రల్లోనూ మెప్పిస్తున్నా. విజయవాడలో 'సుమధుర' హాస్యనాటికల పోటీల్లో వరుసగా ప్రథమ బహుమతి అందుకుంటూ వస్తున్నా. 'బ్రతకనివ్వండి' నాటికలో 'ఉత్తమ నటి' అవార్డు గెలిచా. నంది నాటకోత్సవాల్లో పలు ప్రదర్శనల్లో నటించాను.

రంగస్థల ప్రదర్శనలతో సంతృప్తి

ప్రస్తుతం నాటకరంగంలో మహిళా నటీమణుల కొరత కనిపిస్తోంది. మా కజిన్ సిస్టర్ అమృతవర్షిణి, నాకు అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. ఇద్దరం ఏడాదిలో 300 రోజులు ప్రదర్శనలు చేస్తున్నాం. రంగస్థలంపై ఇప్పుడు మహిళలకు అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి. పట్టుదలతో నటన నేర్చుకుని, దర్శకుడు చెప్పినట్టు నటించగలిగితే రాణిస్తారు.



ఇటీవల పినాకినీ ఎక్స్‌ప్రెస్ రజతోత్సవం సందర్భంగా ప్రత్యేక వేడుకలు (ఇన్‌సెట్‌లో) ప్రయాణికులతో కేక్ కటింగ్

వినూత్న రైల్ వే

విజయవాడ రైల్వేస్టేషన్ వినూత్న కార్యక్రమాలతో మరింత పురోగతి సాధిస్తోంది. ఎప్పుడూ రద్దీగా ఉండే విజయవాడ జంక్షన్ మీదుగా రోజూ 350కిపైగా ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అన్ సీజన్‌లో లక్షన్నర, సీజన్‌లో రెండు లక్షల మంది ప్రయాణికులు వచ్చివెళ్తుంటారు. ఈ మేరకు ప్రయాణికులు, సిబ్బందికి ఉపయోగపడేలా, రైల్వేస్టేషన్ మరింత ప్రగతి సాధించేలా ఇక్కడి రైల్వే అధికారులు వినూత్న కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నారు. - రైల్వేస్టేషన్ (విజయవాడ)

స్వచ్ఛమేవ జయతే..

విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ రైల్వేస్టేషన్‌లలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతున్నారు. ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకూ ఈ కార్యక్రమం జరుగుతోంది. డీఆర్ఎం ఆర్.ధనుంజయులు, ఏడీఆర్ఎం కె.వేణుగోపాలరావు వంటి ఉన్నతాధికారులు పాల్గొని కిందిస్థాయి అధికారులు, సిబ్బందిలో స్ఫూర్తి నింపుతున్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా స్టేషన్‌లోని 10 ప్లాట్‌ఫాంలు, విశ్రాంతి మందిరాలు, తారాపేట టెర్మినల్ పార్శిల్ కార్యాలయాలను శుభ్రం చేస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌తో పాటు డివిజన్‌వ్యాప్తంగా ఉన్న వివిధ స్టేషన్‌లు, పలు రైళ్లలో ఈ కార్యక్రమం చేపట్టడమే కాకుండా ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నారు.

పినాకినీ ఎక్స్‌ప్రెస్‌కు పుట్టినరోజు

విజయవాడ నుంచి చెన్నైకు రాకపోకలు సాగించేందుకు ఒక ఎక్స్‌ప్రెస్ రైలు కావాలన్న పలు వ్యాపార, కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు 1992, జూలై ఒకటో తేదీన రైలు నంబరు 12711-12712 విజయవాడ-చెన్నై-విజయవాడ పినాకినీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. అత్యంత సౌకర్యవంతమైన సీటింగ్‌తో ప్రయాణికులకు ఆహ్లాదకరమైన ప్రయాణాన్ని ఈ రైలు అందిస్తోంది. 431 కిలోమీటర్ల విజయవాడ నుంచి చెన్నైకు ప్రయాణికులను కేవలం 7 గంటల్లో చేరవేస్తోంది ఈ రైలు. ఈ రైలు రజతోత్సవాన్ని గతనెల ఒకటో తేదీన విజయవాడ రైల్వేస్టేషన్ మేనేజర్ సీహెచ్ సురేష్, ఇతర అధికారులు వైభవంగా జరిపారు. రైలును అందంగా అలంకరించడంతో పాటు ప్రయాణికులతో కేక్ కట్ చేయించి వేడుకలు చేశారు.



విజయవాడ రైల్వేస్టేషన్‌లో అధికారులు చేపట్టిన స్వచ్ఛభారత్



ఆపరేషన్ ముష్కాన్‌లో ఓ చిన్నారిని తండ్రికి అప్పగిస్తూ..

సిబ్బంది సేఫ్టీకి ప్రాధాన్యం

వేసవిలో రైలు డ్రైవర్లు, గార్డులు తదితర సిబ్బంది దాహార్తిని తీర్చేందుకు డీఆర్ఎం ఆర్.ధనుంజయులు ఆదేశాల మేరకు సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ నహేమియా ఆధ్వర్యంలోని అధికారులు, సిబ్బంది అటు దువ్వాడ (విశాఖపట్నం జిల్లా) నుంచి ఇటు నెల్లూరు జిల్లా తడ వరకూ విస్తరించి ఉన్న విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని వివిధ రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. లస్సీ, మజ్జిగ పంపిణీ చేశారు. అంతేకాదు.. సిబ్బంది బాగోగులు తెలుసుకునేందుకు 'కై సీ హో' కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఉద్యోగికి ఫోన్‌చేసి బాగోగులు అడిగి తెలుసుకుంటారు.

ఆపరేషన్ ముష్కాన్

ఇంటి నుంచి వివిధ కారణాలతో వచ్చి విజయవాడ రైల్వేస్టేషన్‌లో తిరుగుతున్న చిన్నారుల వివరాలు తెలుసుకుని వారి తల్లిదండ్రులకు చేర్చడానికి 'ఆపరేషన్ ముష్కాన్' కార్యక్రమం చేపట్టారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన రైల్వే ఎస్పీ కేవీ మోహనరావు ఆదేశాల మేరకు జీఆర్పీ సీఐ జి.రత్నరాజు బృందం ఆపరేషన్ ముష్కాన్‌ను చేపట్టింది. రెండు నెలల్లో చైల్డ్‌లైన్ బృందం సహకారంతో పలువురు చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కలిస్తాం



ప్రయాణికుల భద్రతతో పాటు మెరుగైన సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు చేపడుతున్నాం. డివిజన్ పరిధిలోని పెద్ద స్టేషన్లతో పాటు చిన్నచిన్న స్టేషన్లలో కూడా పరిశుభ్రతకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నాం. స్వచ్ఛబారత్ కార్యక్రమంపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నాం. దీనికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తోంది. మా సిబ్బంది, అధికారులు విశేషస్థాయిలో కృషి చేస్తూ విజయవాడ రైల్వేస్టేషన్‌ను ప్రగతి బాటలో నడిపిస్తున్నారు.

– ఆర్.ధనుంజయులు, డీఆర్ఎం



కళాకారిణి నాట్యభంగిమ




ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నాట్య విన్యాసం

అంబికే త్రయంబికే..

శక్తిదాయని, పరమేశ్వరి, మహాకాళి, మహాసరస్వతి, లలితా త్రిపుర సుందరి, సర్వమానవ కోటిని శాసించే జగదాంబను స్తుతిస్తూ ప్రదర్శించిన 'త్రయంబక' నృత్యరూపకం ఆద్యంతం భక్తులను ఆనంద డోలికల్లో ముంచెత్తింది. లలితా సహస్రనామ శక్తి నేపథ్యంగా ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం నిర్వహణలో ఆదివారం విజయవాడలోని మొగల్రాజపురం సిద్ధార్థ కళాశాలలో చెన్నైకి చెందిన శ్రీదేవి నృత్యాలయం నిర్వాహకురాలు షీలా ఉన్నికృష్ణన్ బృందం ప్రదర్శించిన ఈ రూపకం వీక్షకులను భక్తిరససంద్రంలో ముంచెత్తింది. త్రయంబకలోని అంశాలు అంతర్లీనంగా సాగుతూ శక్తి ప్రాధానత్యను వివరిస్తూ రూపకం సాగింది. పుష్పాంజలితో ప్రారంభించి, లోకమాత శక్తిని ప్రార్థిస్తూ లక్ష్మీభజన్, దుఃఖ నివారణాష్టకం, అష్టలక్ష్మి స్తోత్రం, సరస్వతి భజన, నవవర్ణకృతి, మహిషాసురమర్దిని తదితర అంశాలకు నృత్యాలను అభినయించారు. నృత్య దర్శకత్వం, నట్టువాంగం అంశాన్ని షీలా ఉన్ని కృష్ణన్, గీతం, చిత్రాంజలి కృష్ణకుమార్ సహకరించగా, హరిణి జీవిత, భైరవి వెంకటేష్, మృదుల రవికుమార్, మృణాళిని శివకుమార్, రాజదర్శిని, సితార, సంజనా రమేష్, అద్వైత తదితరులు నృత్యాలను అభినయించారు. కార్యక్రమాలను కళాపీఠం కార్యదర్శి చివుకుల సుందరరామశర్మ, తెలుగు అధ్యాపకులు కె.మన్మథరావు నిర్వహించారు.

– విజయవాడ కల్చరల్





జగజ్జనని కైమోడ్పులివే..